
రెడ్డి సామాజిక, చారిత్రక కథనాల సమాహారం

# రెడ్డి జాగృతి

అక్షరంగా మొలకెత్తిన ప్రతీ సిరాచుక్క ఒక కరవాలం

సంపుటి : 05 సంచిక : 03 సెప్టెంబర్ - 2021 పేజీలు : 68




రావి నారాయణ రెడ్డి వర్ధంతి సందర్భంగా రెడ్డిజాతికి పునరంకితమవుతూ... ప్రారంభసంచిక



ద్మశ్రీ చింతల వెంకటరెడ్డి | మన రెడ్డి ప్రముఖులు | రెడ్డి మేధోమధన సదస్సు

లాంకురేశ్వరీ దేవి వైభవం | మన రెడ్డి చరిత్ర | కోటప్ప కొండలో జరిగింది ఏంటి?

కాలంలోకి ప్రయాణం | సాయుధపోరాటంలో రెడ్లు | మనలో మనం

ీకట్లో కలిసిన మరణం | అధికారపీఠం దద్దరిల్లేలా సమరభేరి | రెడ్డిగారి కోట ఇంకా ఎన్నో...

# రెడ్డి జాగృతి - టీమ్

## బుట్టెంగారి మాధవ రెడ్డి వ్యవస్థాపక అధ్యక్షులు

**సెల్ : 95330 99999, 92909 06777**

కొట్టం మధుసూదన్ రెడ్డి : 90004 65027   ఆకుల తిరుమల్ రెడ్డి: 90006 19911

నిరుడు దయాకర్ రెడ్డి: 94945 49806   కొత్త విద్యారెడ్డి : 91218 65877

కందాడి రాజిరెడ్డి : 90520 11115   మెందు శ్రీకాంత్ రెడ్డి: 94909 06777

## రెడ్డి జాగృతి - ఫౌండర్ మెంబర్స్,అన్ని జిల్లాల ముఖ్యనాయకులు

1. ఎడ్ల ఉప్పల్ రెడ్డి
2. కాంతాల నారాయణ రెడ్డి
3. యెద్దండి మధుసూధన్ రెడ్డి
4. పోరెడ్డి శంతన్ రెడ్డి
5. చాడ కరుణాకర్ రెడ్డి
6. సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి
7. సామల కృష్ణా రెడ్డి
8. సామల శ్రీనివాస్ రెడ్డి
9. గోవర్ధన్ రెడ్డి
10.సంజనంగారి ఛనేశ్వర్ రెడ్డి
11. అలుగుబెల్లి రాం రెడ్డి
12. పగిడల నరసింహా రెడ్డి
13. గాదె సైదిరెడ్డి
14. లక్కిడి చంద్రశేఖర్ రెడ్డి
15. సంకేపల్లె మోహన్ రెడ్డి
16. ఎర్రవెల్లి మంజులా రెడ్డి
17. దోణాల నాగార్జున రెడ్డి
18. కోమటి రెడ్డి లక్ష్మీ నరసింహా రెడ్డి
19. యాలాల మహేశ్వర్ రెడ్డి
20. లచ్చగారి ప్రశాంత్ రెడ్డి
21.  దెంది అమర్‌నాథ్ రెడ్డి
22. నరహరి శ్రీధర్ రెడ్డి
23. గుడుపలి జయసింహా రెడ్డి
24.పిసరి జయంత్ రెడ్డి
25. మనేశ్వరం శ్రీరామచంద్రా రెడ్డి
26.బద్దం శ్రీనివాస్ రెడ్డి
27. గడ్డం నరేష్ రెడ్డి
28. నారెడ్డి నరసింహా రెడ్డి
29. కాలసాని సంజయ్ రెడ్డి
30. జమ్ముల భరత్ రెడ్డి
31. నంద్యాల జగన్‌మోహన్ రెడ్డి
32. నూకల వెంకట రెడ్డి
33. కుందూరు రాంరెడ్డి
34. వెర్మారెడ్డి సంతోష్ రెడ్డి
35. పటోళ్ళ వెంట్రామి రెడ్డి
36. పటోళ్ళ మాణిక్ రెడ్డి
37. పటోళ్ళ తిరుపతి రెడ్డి
38. పరమితి చరణ్ రెడ్డి
39.చెకుర్త నాగి రెడ్డి
40 మైల మురళీధర్  రెడ్డి
41 రావుల శ్రీనివాస్ రెడ్డి.
42.గుంటకండ్ల వెంకట రెడ్డి
43. దోకురు కార్తీక్ రెడ్డి
44. దోకురు శ్వేతా రెడ్డి
45. సామల విశ్వశాంత్ రెడ్డి
46. ధొండేటి పార్థూ రెడ్డి

# రెడ్డి జాగృతి

రెడ్ల ఆత్మగౌరవ పత్రిక

సంపుటి : 05 సంచిక : 03 సెప్టెంబర్ - 2021



**గౌరవ సంపాదకులు**

బుట్టెంగారి మాధవ రెడ్డి

సెల్ : 95330 99999

**సంపాదకులు**

పాపి రెడ్డి

**ఎడిటోరియల్ బోర్డ్**

కొట్టం మధుసూదన్ రెడ్డి

సెల్ : 90004 65027

ఆకుల తిరుమల్ రెడ్డి

సెల్ : 90006 19911

నిరుడు దయాకర్ రెడ్డి

సెల్ : 94945 49806


## రెడ్డి బంధువులకు విన్నపం

ప్రారంభసంచికగా మీ ముందుకు ఉచిత సంచికగా మీ అక్కున చేర్చుకున్నారు. ఇదేవిధంగా...మన రెడ్డి జాతి హితం కోసం అక్షర రూపం ఎత్తిన మీ స్వరంలోని ప్రతి బాధను, భాషతో మమేకమై...మీ ముందుకు తెస్తున్న రెడ్డి జాగృతి పత్రికను ఆధరిస్తూ..

మున్ముందు సంచికల కోసం చందాదారులుగా చేరి, మాన జాతి అభ్యున్నతికి, మేముసైతం అంటూ...కదిలివస్తారనీ, రెడ్డి జాగృతి మాసపత్రికను కూడా ఆదరిస్తారని ఆశిస్తూ...

మీ సలహాలు,సూచనలు, సందేహాల కోసం, చందా వివరాలను కోసం మమ్ముల్ని సంప్రదించండి .

**- టీమ్ రెడ్డి జాగృతి : 95330 99999**


Printed, Published & Owned By : **SWAPNA REDDY**
Printed at GRR Printers, Plot No.267, Near Community Hall,
Huda Sai Nagar - Vanastalipuram, Rangareddy Dist-70.
TS Published at H.No.4-57, Torror -Village, Abdullapurmet (Mandal),
Hayath Nagar, Rangareddy ( Dist.) -501511.


## విషయసూచిక


1. సంపాదకీయ వ్యాసం 04
2. రెడ్డి హక్కుల సాధన కోసం రెడ్డి జాగృతి... 05
3. తెలంగాణాలో 10శాతం అగ్రవర్ణపేదలకు... 09
4. మన హక్కుల సాధనకై...ఒకే నినాదం 10
5. మట్టిమనిషి...పద్మశ్రీ చింతల వెంకట రెడ్డి 11
6. రెడ్ల చరిత్ర 12
7. కేంద్రసాహిత్య అకాడమీ అవార్డుకు రెడ్డిబిడ్డ 14
8. బంధనాలు ఆపలేని అల 16
9. రెడ్డి రాజుల వైభవప్రతీక - కొండవీడు కోట 18
10. మన రెడ్డి ప్రముఖులు 21
11. రెడ్డి రాజుల కులదైవం శ్రీమూలాంకురేశ్వరీ 22
12. సోషల్ మీడియా మార్కెటింగ్ గైడ్ సిరిస్ 24
13. అధికారపీఠాలు కదిలేలా రెడ్ల సమరభేరి 26
14. పేదరెడ్ల పక్కుల సాధనకై... 29
15. మనలో మనం - మన రెడ్లలో ఐక్యత ఏది? 31
16. రెడ్డి పదం పుట్టుపూర్వోత్తరాల్లోకి... 33
17. రెడ్డిగారి కోట ( సీరియల్ ) 36
18. రెడ్డి జాగృతి మహాప్రస్థానంలో మైలురాళ్లు 38
19. ప్రతి అడుగు పేదరెడ్ల సంక్షేమం కోసం 39
20. కోటప్ప కొండ ఘటనకు 112 ఏళ్లు 42
21. చీకట్లో కలిసిన మరణం 45
24. రెడ్డి ప్రముఖులు 47
25. రెడ్డి రాజుల పరిపాలన కాలంలోకి... 50
26. సాయుధపోరాటంలో రెడ్లు 53
27. గణేష్ చతుర్థి శుభాకాంక్షలుతో... 59
28. తెలంగాణ ప్రాంతంలో రెడ్డి రాజులు 62

......ఇంకా మరెన్నో...



Send your Emails to Us
E-mail : editorreddyjagruthi@gmail.com



డిటిపి, సబ్ ఎడిటింగ్
నల్లా సాయి రెడ్డి
Contact No : 9160205677

రాబోవు రోజులు అన్ని మంచికోసం అడుగులేయ బోతున్నాం అనేది ఆశావాదం. గతం అనేది తీపిని పంచినా, చేదును పంచినా.. వగరుతో విరక్తి కలిగించినా... మార్చలేనిది. ప్రస్తుతం జరిగేది మాత్రం మన చేతిలో ఉండి...మనం తీసుకునే నిర్ణయాలను బట్టి భవిష్యత్తును నిర్ణయిస్తుంది.

రెడ్డి జాగృతి స్థాపించిన నాటి నుండి ప్రతి అడుగు పేద రెడ్ల సంక్షేమం కోసం పోరాటమే చేసాము... రెడ్డి జాగృతి కీర్తిపతాక ఎగురుతుంటే తల ఎత్తుకొని నిలిచాం. మన ప్రతి పోరాటం ఒక మంచి మలుపుకి నాంది కావాలనుకున్నాం... సాధించుకున్నాం...న్యూస్ పేపర్ దాకా రాలేదో... పబ్లిష్ అయ్యాక కూడా ఎడిటింగ్‌లో పోయాయో తెలియదు కానీ, లోకానికి మాత్రం నిజం తెలియరాలేదు. రెడ్డి బ్రతుకుల చిత్రాన్ని ఆవిష్కరించలేక పోయాయి.

మన ఆత్మగౌరవాన్ని పెంచడానికి మనమే ఒక పత్రిక మొదలు పెట్టి అక్షర యగ్నం సాగిస్తే..మన రెడ్డి యువతకు కొందరికి ఉపాధి అవుతుంది...మరి కొందరికి చేయూత అవుతుంది. నిజం కోణాలను ఆవిష్కరించేందుకు ఒక వేదిక అవుతుంది...అనే ఒక చిన్న ఆలోచన ఈ రెడ్డిజాగృతి పత్రికకు ప్రాణం పోసింది.

రెడ్డి జాగృతి సిద్ధాంతాలే ఊపిరిగా రెడ్డి జాగృతి మాసపత్రిక ప్రతి రెడ్డి తలుపు తట్టనుంది. ఆదరించి అక్కున చేర్చుకోండి. మన చరిత్ర రెడ్డి జాగృతి బృందం ప్రతి చీకటి కోణం వెనుక ఉన్న నిజాన్ని మీ ముందుకు వెలుగులోకి తీసుకువస్తుంది. రెడ్డి రాజుల పరిపాలన కాలం మొదలు...రైతాంగ సాయుధ పోరాటంలో రెడ్డి యోధుల చరిత్రలు, తెలంగాణ పోరాటంలో సమిధలై, ఫోటోలు కూడా మిగలని కొందరు రెడ్డి యోధుల గాధలను ఆవిష్కరించడానికి తీవ్ర



కృషి చేస్తుంది. ఒక కష్టం యొక్క ఫలితం మన చరిత్రను సరైన కోణంలో ఆవిష్కరించ గలిగితే మన ఆశయం నెరవేరినట్లే...నిజాన్ని నిర్భయంగా మీ ముందుకు అక్షర ధార కట్టిస్తాం.రెడ్డి మహోన్నతులు, రాజకీయాలకు, పేద, ధనిక అనే తేడా లేకుండా.. ప్రతి ఒక్కరిని మా అక్షరాలతో స్పృషిస్తాం.. ఒకప్పటి పరిస్థితులని తలుచుకుంటూనే...నేటి పరిస్థితులను ఆవిష్కరిస్తాం.. రెడ్డి యువత భవిష్యత్తుకు స్వయం ఉపాధి మార్గం ద్వారా..ఎలాంటి అవకాశాలు ఉన్నాయనే విషయాన్ని కూడా ప్రతిసారి ఒక కొత్త ఫీచర్‌తో మీ ముందుంటాం.

అక్షరాలను లాభాపేక్షతో...వ్యాపారాలు చేయడం వల్ల దానికి ఉన్న ఆశయం దెబ్బతింటుందనేది మా అభిప్రాయం. అందుకే ప్రతి రెడ్డి బంధువు సహకరించండి. మీ పరిసర ప్రాంతాలలో ఉన్న ఖచ్చితమైన సమాచారాన్ని, రెడ్డి వర్గానికి చెందిన ఎలాంటి సమాచారాన్నైనా మాకు వాట్సాప్ ద్వారా, మెసేజ్ ద్వారా తెలియజేయండి. స్థానికంగా మేము నిర్ధారించుకున్న తరువాత ఖచ్చితంగా మీరు ఇచ్చిన సమాచారం..ప్రతి రెడ్డి ముందుకు తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉంటుంది మన రెడ్డి జాగృతి

# రెడ్డి హక్కుల సాధనకోసం...రెడ్డి జాగృతి...

" రాజ్యాంగం...ప్రతి ఒక్కరిని సమాన హక్కులు అందించాలి. లౌకిక రాజ్యం అని గర్వంగా చెప్పుకున్న ప్రవేశికలో ఉన్న పదాలలో ఆచరణీయతలో ఉన్నప్పుడే అది ప్రజారాజ్యాంగం అవుతుంది. లేనప్పుడు అది కేవలం వర్గరాజ్యాంగంలాగానే మిగిలిపోతుంది. తరతరాలుగా అగ్రకులాల పేరిట ప్రభుత్వ పథకాలకు, రాయితీలకు దూరం చేస్తూ...కనీసం గంజికి దిక్కు లేని రెడ్లను సంక్షేమ పథకాలకు దూరం చేస్తూ...బెంజిలో తిరిగే వారికి రాయితీలు అందించి అక్కున చేర్చుకుంటే, కులం పేరుతో కాకుండా ఆర్థిక పరిస్థితుల ఆధారంగా రిజర్వేషన్లు, ప్రభుత్వ పథకాలు రాయితీలు అమలు జరిగినప్పుడే సరియైన న్యాయం జరుగుతుంది."

రెడ్డి అనేది ఒక సామాజిక బాధ్యత. పూర్వపు రోజులలో రెడ్డి గ్రామం అనే కుటుంబానికి రెడ్డి అనేవాడు పెద్దగా ఉంటూ, గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయమే ప్రధాన ఆధారంగా వృత్తి చేసుకుంటూ, ఎన్నో కులాలను, మతాలను మరియు వర్గాలను ఒక గొడుగు కింద చేర్చి, భిన్నత్వంలో ఏకత్వం చాటాడు.

ఆపదకాలంలో సాయం కోసం రెడ్డి అని పిలిస్తే రెడీ అనేవాడు రెడ్డి. ఒకనాటి చారిత్రక సామ్రాజ్యాలకు, నేటి పరిపాలన విధానానికి మధ్య వారధిగా, బ్రిటీష్ సామ్రాజ్యంలో ట్యాక్స్ కలెక్టర్ గా , నైజాం రాజ్యంలో పాలకుడిగా , అపరభగీరధుడిగా, రైతునేస్తంగా పూజలందుకున్న ఎందరో మహోన్నతులు, ఎన్నోరంగాలలో అలుపెరగని సేవను మన భారత దేశానికి అందించిన ఘనత మన రెడ్డి జాతిది. డొక్కల కరువులో కూడా వందలాది మందికి ధారాళంగా అన్నదానం చేసిన బుడ్డా వెంగళరెడ్డిని చరిత్ర కీర్తించక మానదు.

ప్రతి ఒక వర్గాన్ని ఆదరించి అక్కున చేర్చుకున్న మనం...రాజ్యాంగ వివక్ష కారణంగా మన కోల్పోయిన హక్కుల కోసం, సంక్షేమం కోసం పోరాడవలసిన అవసరం ఏర్పడింది. ప్రభుత్వం దృష్టిలో, రాజ్యాంగం దృష్టిలో అందరూ సమానమే అని చెప్తూనే అగ్రవర్ణం ముద్రవేసి, సంక్షేమం నుండి ఆమడ దూరంలో పెట్టి, అధ్వాన్నమైన పరిస్థితికి తెచ్చారు. ఇంకా మనం గొంతు విప్పకుండా ఇలాగే చోధ్యం చూస్తూ కూర్చుంటే... గత చరిత్ర ఘనం...మరి వర్తమానం ప్రశ్నార్థకం...భవిష్యత్తు అంధకారం.

సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, గణతంత్ర రాజ్యం...అని ప్రవేశికలో చాటుకుంటూ...వెనకబాటు కారణం చూపించి, 70 సంవత్సరాలుగా ప్రభుత్వం సకల సౌకర్యాలతో కొన్ని వర్గాలను చూస్తూ, వాటి పోషణ నిమిత్తం కావలసిన ధనం సంపాదించి పెట్టడానికే అగ్రవర్ణాలు అనే రీతిలో, ప్రవేశ పరిక్ష నుండి మొదలు ఉద్యోగంలో పదోన్నతుల దాకా, మన సమాధులపై వారికి పట్టుపరుపులు వేసి సేద తీరుస్తున్నాయి. నిరాదరణకు గురై, వివక్షలో మగ్గిన వర్గాలకు ఖచ్చితంగా ప్రత్యేక రాయితీలు, పథకాలు అమలు చేయాలి. వారి వర్గ ఉన్నతికి తోడ్పాటు అందించాలి...దీనిని ఎవ్వరూ ఆక్షేపించరు. కానీ, అదే సాకుగా గత 70 సం॥లుగా ఎటువంటి సమీక్ష లేకుండా కొనసాగిస్తుంది. 10 సం॥లకి ఒకసారి ఈ రిజర్వేషన్‌లపై సమీక్ష జరిగి, వారి ఉన్నతి ఆధారంగా రాయితీల కల్పనలో మార్పుతేవాలి. కానీ... జరుగుతున్నది ఏంటి...?

రాజ్యాంగం వివక్షతో మనము కోల్పోతున్న హక్కుల కోసం , సంక్షేమం కోసం చిత్తశుద్ధి, పట్టుదల, నిరంతరం పోరాడటానికి విశిష్టమైన ఆలోచన, ఆచరణ దృడసంకల్పం కలిగి మన లక్ష్యాన్ని సాధించటానికి ఒక వేదిక ఉండాలనే ఆలోచనకు కార్యరూపమే మన రెడ్డి జాగృతి.

రెడ్డిజాతి సంక్షేమం కోసం మూలం నుండి మార్పు రావాలంటే, వ్యవసాయం చేస్తూ అప్పులపాలై, మెడకి ఉరితాడుతో అలంకరించుకుంటున్న మన రైతుల స్థితిగతులను మొదలుకొని, ఉద్యోగం, ఉపాధి అవకాశాలలో ఎలాంటి అవకాశాలు లేక, ఎండమావులై ఊరిస్తూ, చివరకి నిరాశ మధ్య మసులుతున్న యువత వరకు వివిధ స్థాయిలలో మార్పు రావాలి. దీని కోసం ఏ సేవాసంస్థ వల్లనో, కొంత మొత్తం నిధులతోనో సాధ్యం కాదు. వేల కోట్ల నిధులు అవసరం అవుతాయి , మనము సంక్షేమ సంఘాల తో ఆ లక్ష్యాన్ని సాధించలేము , కావున ఆ నిధులను సాధించుకొనుటకు ఐక్యతతో పోరాడి, ప్రభుత్వం మెడలు వంచైనా సరే సాధించాలి. అందువల్లనే, ఒక పటిష్టమైన వేదిక ఏర్పాటు కోసం విశాలమైన భావంతోనే, ప్రాంతాలకు, రాజకీయాలకు అతీతంగా, రెడ్డి హక్కుల సాధన ఉద్యమమే ధ్యేయంగా, రెడ్డి రిజర్వేషన్స్ , రెడ్డి కార్పొరేషన్ , సంక్షేమం , హక్కుల సాధనే లక్ష్యం గా, ఎలాంటి స్వార్ధము , లాభాపేక్ష , సంకుచిత భావాలూ లేకుండా పూర్తిగా పార్గదర్శకంగా మన హక్కుల సాధనకోసం, విశ్వవ్యాప్తంగా రెడ్డి ఐక్యత కోసం ఏర్పాటు చేసిన వేదికే రెడ్డి జాగృతి.

ప్రతీ అంశాన్ని, ప్రతీ రెడ్డి పరిస్థితిని, యువతీ, యువకుల సాధక బాధకాలను అధ్యయనం చేసిన , విద్యావంతులు , ప్రముఖుల ఆలోచనలతో ఏర్పాటు చేసిన వేదిక రెడ్డి జాగృతి. ఈ వేదిక ఏ ఒక్కరికో సొంతం కాదు. మీ గొంతుకై ప్రతిధ్వనిస్తుంది. అందరూ తన, మన, చిన్న,పెద్ద అనే బేధాలు వదిలేసి, విశ్వవ్యాప్తంగా ఒకే వేదికకి నాయకత్వం వహించడానికి ముందుకు కదలండి. సమిష్టి నాయకత్వంలో పోరాటం చేయడానికి విద్యార్ధులు, యువతీ యువకులు, రైతులు సిద్ధంగా ఉన్నారు.

ఇప్పటికే గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి దాకా రెడ్డి హక్కుల సంక్షేమం కోసం పోరాడే ఎన్నో వేదికలు ఉన్నా సరే, సంక్షేమ సాధనలో ఒక్కటై ముందడుగు వేసి, మన బాధలు ముక్తకంఠంతో వినిపించలేక పోయాయి. ఈ పోరాటం నీది, నాది కాదు, మన అందరిది , మనం వేసే ప్రతీ ఒక అడుగు ఎన్నో జీవితాలకు వెలుగునిస్తుంది. అనే ఆశయాన్ని ఊతంగా చేసుకొని ఏర్పాటైన వేదిక ఈ రెడ్డి జాగృతి.

ప్రభుత్వం చేసే ప్రతి చట్టం ఏదో ఒక వర్గానికి చుట్టంగా మారుతూ, మన అస్థిత్వానికి ప్రశ్నార్థకంగానే మారుతుంది. ఇది మన జీవితం. మన తాతలు... తండ్రులు మౌనంగా భరించారు. ఉన్నంతలో సర్దుకొని రెడ్డిగారి కిరిటం కిందనే బ్రతుకులీడ్చాం...భరించినందుకే మన జీవితం ఇలా తగలడింది. మనమూ భరిస్తే రేపటితరం మాట్లాడటానికి కూడా అర్హత కోల్పోతారు. మౌనం కాదు, కావాల్సింది పోరాటం.. సిద్ధాంతం కాదు ఉద్యమం కావాలి. మన సమస్యకు పరిష్కారం పోరాటమే.

గ్రామీణ వ్యవస్థలో అందరిని ఆదరించాం... అందరిని అక్కున చేర్చుకున్నాం... పాలకులను చేశారు ప్రజలు... నమ్మి అప్పగించిన బాధ్యత కోసం సొంత ఆస్తులను కరిగించి, గ్రామాభివృద్ధి చేసిన వారు లేకపోలేదు. వ్యవసాయం కోసం ప్రభుత్వం ప్రకటించే

ఏ పథకంలోనైనా...మనకు అదే అన్యాయం జరుగుతుంది. సమాజంలో కొందరు ఆస్థిపాస్తులు కూడ గట్టుకున్న రెడ్డిలను చూసి, కొందరు నాయకులను చూసి, రెడ్లు ఆర్థికంగా బాగున్నారనే భ్రమలో ఉన్నారు.

రెడ్డి జాగృతి నిర్వహించిన రెడ్డి భరోసా యాత్రలో మనకు కనిపించే ఈ నిజానికి ఆవలవైపు, పూటకి గతిలేక, బ్రతుకు తెరువు కోసం చిన్న చిన్న పనులు చేస్తూ, పట్నంలో వైద్యం కరువై ప్రాణాలు వదిలిన గాధలెన్నో, ఇదిగాక, కనీస వైద్యం కోసం సాయం కోసం, పూట తిండికి లేక చేయి చాచడానికి అభిమానం అడ్డొచ్చి గాలిలో కలిసిన రెడ్డి బంధువుల ప్రాణాలెన్నో.. సాక్ష్యాలుగా ఉన్నాయి.

ఇంతటి అధ్వాన్నమైన పరిస్థితులు ఎదురౌతున్నా కూడా...ప్రభుత్వం కళ్లు తెరచి సంక్షేమం కోసం ఎంతో కొంత చేస్తుంది అని మాత్రమే ఆలోచిస్తూ కూర్చుంటే, ఏ మాత్రం పరిస్థితులలో మార్పురాదు. మనదైన గొంతుకను దిక్కులు పిక్కటిల్లేలా చెప్పడానికి మనకంటూ ఉన్న వేదిక రెడ్డి జాగృతి...ఇది మన తరపున మాట్లాడుతుంది తప్ప మరే రాజకీయ శక్తుల మోచేతి నీళ్లు తాగి, మత్తుగా నిద్ర తూగదు. ప్రతి రెడ్డి బిడ్డ జన్మత: ప్రతి సభ్యుడు వీఐపీయే. వివిధ రంగాలలో అనుభవజ్ఞులైన ఎందరో యువతకు మార్గదర్శకం చేయడానికి ఇక్కడ ఉన్నారు.

## రెడ్డి జాగృతి ఉద్యమ ఆశయాలు

1. విద్యా – ఉద్యోగ అవకాశాల్లో రెడ్డి విద్యార్థులకు రిజర్వేషన్స్ కల్పించాలి.
2. రెడ్డి యువతకు స్వయం ఉపాధి – సహకార రంగాలలో ప్రభుత్వ చేయూత అందించాలి.
3. రెడ్డి విద్యార్థులకు కూడా ప్రత్యేక గురుకులాలు – స్టడీ సర్కిళ్ళు ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి.
4. పేద రెడ్డి విద్యార్థులకు పూర్తి స్థాయి ఫీజు రియంబర్స్‌మెంట్ వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.
5. రెడ్డి విద్యార్థులకు ప్రవేశ పరీక్షలలో కటాఫ్ మార్కులు, వయో పరిమితి తేడాలను తగ్గించాలి.
6. అందరితో సమానంగా రైతు సంక్షేమం – ఆరోగ్యపథకాల సమాన వర్తింపు కలగజేయాలి.
7. పేద రెడ్లకు చేయూతనిచ్చేందుకు ప్రత్యేక నిధులతో రెడ్డి కార్పోరేషన్ ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి.
8. వ్యవసాయాన్నే నమ్ముకున్న 60 సంవత్సరాలు నిండిన ప్రతీ రైతు బిడ్డకు “అన్నదాత” పేరుతో నెలకు 5000 రూపాయల గౌరవ పింఛను మంజూరు చేయాలి.
9. వ్యవసాయం చేస్తున్న సమయంలో పొలంబాటలో ప్రమాదవశాత్తు మరణించిన రైతు కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రభుత్వమే చెల్లించాలి.
10. పేద రెడ్డి విద్యార్థులు ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లి చదువుకునేందుకు కావలసిన “ విదేశీ విద్యా నిధి ”పేరుతో ప్రభుత్వమే అందజేసి, విద్యార్థుల చదువులకు సహకరించాలి.
11. వ్యవసాయానికి, ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసి, రైతులకు వ్యవసాయానికి అనువు గాని కాలంలో ఉపాధి అందేవిధంగా చర్యలు తీసుకోవాలి.

మనం చేయాల్సిందల్లా... వారి అనుభవాలను క్రోడీకరించు కుంటూ యువ శక్తిని మేల్కొలిపి లక్ష్యసాధన దిశగా ముందడుగులు వేయడమే. జులై 01, 2015న రెడ్డి జాగృతి ఆవిర్భావం జరిగింది. అంతకు ముందు కూడా పేదరెడ్ల సంక్షేమం కోసం ఫేస్‌బుక్ వేదికగా తన బలమైన గొంతుక వినిపిస్తున్నా కూడా, పూర్తిస్థాయి రెడ్డి ఆర్గనైజేషన్‌గా రెడ్డి జాగృతి తొలిఅడుగులు మొదలు పెట్టి ఉద్యమ దిశలో తనదైన ముద్రతో కొనసాగుతుంది.

రెడ్డి జాగృతి ఆశయాలు ప్రతి స్థాయిలో ఉన్న రెడ్డి బిడ్డల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దడానికి ఉద్దేశించబడినవి. అంతే కాకుండా చారిత్రకంగా మనం గమనించినట్లయితే, ఎందరో రెడ్డి మహోన్నతులు ఉన్నప్పటికి భవిష్యత్తు తరాలకు మన రెడ్ల చరిత్ర తక్కువగానే లభ్యం అవుతుందని చెప్పాలి. కానీ, చారిత్రక విషయాలను తెలియజేస్తూ...ప్రస్తుత పరిస్థితులను బేరీజు వేసుకుంటూ...భవిష్యత్తును ఉజ్వలంగా మార్చడానికి బంగారు బాటలు వేసే దిశగా రెడ్డి జాగృతి ముందడుగులు వేస్తుంది.



## పేద రెడ్ల స్థితిగతులపై బీసీ కమిటీకి వినతిపత్రం అందజేసిన రెడ్డి జాగృతి

బీసీ కమీషన్ ద్వారా వివిధ వర్గాల అభిప్రాయ సేకరణ కోసం ఒక కమిటీ అభిప్రాయ సేకరణ కోసం తెలంగాణ ప్రభుత్వం నియమించింది. అయితే రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ద్వారా వివిధ వర్గాల స్థితిగతులు, వినతులను గురించి అధ్యయనం చేసి, నివేదికను ప్రభుత్వానికి అందజేయడానికి ఆదేశించింది. అభిప్రాయాలను, కమిటీ ముందు వ్యక్తపరచడం జరిగింది.





15 డిసెంబర్ 2016 రెడ్డి జాగృతి బృందం బీసీ కమీషన్ కు లిఖిత పూర్వకంగా వినతి పత్రం రూపంలోనూ, మౌఖికంగా రెడ్డి జాగృతి బృందం అందజేసారు. మనలో ఉన్న పేద రెడ్డిలకు కూడా ప్రభుత్వ చేయూత అందే విధంగా ప్రభుత్వం రిజర్వేషన్స్ మనకు కూడా వర్తింపజేయాలనీ కోరుతూ, సామాజికంగా విద్యా – ఉద్యోగ, ఉపాధి రంగాల్లో అందరితో సమానంగారిజర్వేషన్లు ఇవ్వలని వినతిపత్రాన్ని అందజేసారు. ❊

# తెలంగాణలో అగ్రవర్ణపేదలకు 10% రిజర్వేషన్లు

అగ్రవర్ణ పేదలకు గుడ్ న్యూస్.. ఇక నుంచి పది శాతం రిజర్వేషన్లు అమలుకానున్నాయి. తెలంగాణలోని అగ్రవర్ణాల పేదలకు గుడ్ న్యూస్. ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల వారికి విద్య, ఉద్యో గాల్లో పదిశాతం రిజర్వేషన్లు కల్పించడం కోసం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 50 శాతం రిజర్వేషన్లు అమల్లోకి ఉ న్నాయి. పది శాతం రిజర్వేషన్లను కలుపుకొని, రాష్ట్రంలో రిజర్వేషన్లు 60% చేరుకుంటాయి.



అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు కల్పిస్తామని మోదీ సర్కారు 2019లో ప్రకటించింది. ఇందుకోసం రాజ్యాంగ సవరణ చేపట్టారు. 8లక్షల లోపు వార్షికాదాయం, ఐదెకరాల లోపు వ్యవసాయ భూమి, 1000 చదరపు అడుగుల లోపు ఇంటి స్థలం ఉండొచ్చు.

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల్లో పది శాతం మేర అగ్రవర్ణ పేదలకు దక్కనున్నాయిఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈడబ్ల్యూఎస్) రిజర్వేషన్లకు కుటుంబ వార్షిక ఆదాయం ఒక్కటే కొలమానం కాదు. ఈ మేరకు ఈడబ్ల్యూఎస్ అమలుకు సంబంధించిన విధివిధానాలను ప్రకటిస్తూ కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (డీఓపీటీ) 2019 జనవరి 19న ఆదేశాలు జారీ చేసింది.

రెండేళ్ల తర్వాత రాష్ట్రంలో సైతం 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రెండు మూడు రోజుల్లో సమీక్ష నిర్వహించి ఈ రిజర్వేషన్ల అమలుకు ఉత్తర్వులు 2021 ఫిబ్రవరి 08న, తెలంగాణ ప్రభుత్వం విడుదల చేస్తుంది. కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగానే రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలవుతాయి. ఈడబ్ల్యూఎస్ కోటా కోరుకునే వ్యక్తి కుటుంబ వార్షిక వేతనం రూ.8 లక్షల లోపు ఉండాలి. ఇక్కడ కుటుంబ వార్షిక ఆదాయాన్ని లెక్కించే సమయంలో ఆ వ్యక్తి తల్లిదండ్రులు, 18 ఏళ్లలోపు ఉన్న తొబుట్టువులు, జీవిత భాగస్వామి, 18 ఏళ్లలోపు ఉన్న సంతానాన్ని పరిగణనలోకి తీసుకుంటారు. కుటుంబంలో 18 ఏళ్లకు పైబడిన తోబుట్టువులు, సంతానమున్నా వారి ఆదాయాన్ని కుటుంబఆదాయం కింద లెక్కించరు. కుటుంబ సభ్యుల వేతనాలు, వ్యవసాయం, వ్యాపారం, వృత్తి అన్ని మార్గాల నుంచి వచ్చే ఆదాయాన్ని కుటుంబ ఆదాయంగా లెక్కిస్తారు.

## కుటుంబ ఆదాయ గణన ఇలా..

1. ఈ రిజర్వేషన్లు పొందడానికి 8 లక్షల లోపు వార్షికాదాయం ఉన్నవారే అర్హులవుతారు.
2. ఐదెకరాలలోపు వ్యవసాయ భూమి, 1000 చదరపు అడుగులలోపు ఇంటి స్థలం ఉండొచ్చు.
3. మున్సిపాలిటీలో రెసిడెన్షియల్ ప్లాట్ 109 చదరపు గజాల లోపు ఉండొచ్చు. నాన్ మున్సి పాలిటీ ప్రాంతాల్లో 209 చదరపు గజాల్లోపు ఉం డాలనే నిబంధన విధించారు.
4. నోటిఫైడ్ పురపాలికలు, మున్సిపాలిటీల్లో 100 చదరపు గజాలు, ఆపై విస్తీర్ణంలో నివాస స్థలం

ఉండకూడదు.

5. గ్రామీణ ప్రాంతాల్లో 200 చదరపు గజాలు, ఆపై విస్తీర్ణంలో నివాస స్థలం కలిగి ఉన్నా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వర్తించవు.

ఈడబ్ల్యూఎస్ కోటాను 24 రాష్ట్రాలలో ఇప్పటికే అమలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, ఒడిసా ప్రభుత్వాలు కేవలం ఉన్నత విద్యలో అమలు చేస్తున్నాయి. 22 రాష్ట్రాలలో విద్యా – ఉద్యోగ అవకాశాలలో అమలు పరిచే రాష్ట్రాలపై అధ్యయనం చేస్తుంది. ఈ విధంగా అమలు చేయడం ద్వారా వృత్తి విద్యా కళాశాలలో 25 శాతం అదనపు సీట్లు పెంచుకోవచ్చునని భావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 48 వేల అదనపు వృత్తి విద్యా సీట్లు లభించనున్నాయి.

## మన హక్కుల సాధనలో... విధిని ఎదిరించే సంకల్పం రెడ్డి జాగృతిది

రెడ్డి సమరభేరి, అసెంబ్లీ ముట్టడి, రెడ్డి మార్చ్...ఇలా కార్యక్రమం ఏదైనా, జెండాలు ఎన్ని ఉన్నా ఎజెండా మాత్రం రెడ్డి సంక్షేమం. గర్జించే రెడ్డి సింహాల ముందు..అడ్డంకులు అడ్డదారుల్లో పరుగెత్తాల్సిందే... విధిసైతం తలవంచాల్సిందే..మా ప్రతి నినాదం రెడ్డి సంక్షేమం..హక్కుల సాధనే.













# మట్టి మనిషి... పద్మశ్రీ చింతల వెంకట రెడ్డి

చింతల వెంకట్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి చెందిన వ్యవసాయదారుడు. నాలుగు దశాబ్దాలుగా ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేస్తూ పంటలు పండిస్తున్నాడు. ఈయనకు భారత ప్రభుత్వం 2020 పద్మ పురస్కారాలులో పద్మశ్రీ పురస్కారం ఇచ్చి గౌరవించింది.

మట్టిమార్పిడి, నేల సంతానోత్పత్తిలో సాంకేతికతకు భారతదేశంలో అంతర్జాతీయ పేటెంట్ పొందిన మొట్టమొదటి స్వతంత్ర రైతుగా ఇతను గుర్తింపుపొందాడు. సేంద్రీయ వ్యవసాయం పద్ధతుల్లో తన పేరుకు జాతీయస్థాయిలో పేటెంట్లను పొందారు.



రసాయన ఎరువులు, పురుగు మందులు, శిలీంద్ర సంహారిణి లాంటివి ఉపయోగించకుండా ఇతను వ్యవసాయం చేస్తున్నాడు. తన వినూత్న సేంద్రీయ వ్యవసాయం కోసం రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో అనేక అవార్డులను గెలుచుకున్నాడు. మొదటిసారిగా విత్తన రహిత ద్రాక్షను ఇతనే పండించాడు.

వెంకట్ రెడ్డి 1950, డిసెంబరు 22న ముత్యంరెడ్డి, సత్యమ్మ దంపతులకు మేడ్చల్ జిల్లా, అల్వాల్ లో జన్మించాడు. ముగ్గురు సోదరులు, ఇద్దరు సోదరీమణులలో వెంకట్ రెడ్డి రెండవవాడు. సికింద్రాబాదు ఇంగ్లీష్ మాధ్యమంలో పియుసిలో ఉత్తీర్ణత సాధించి, ఆ తరువాత చదువు ఆపేశాడు.

చెట్టు ఆకులను ఎరువుగా ఉపయోగించి వరి, గోధుమ, ద్రాక్ష పంటల దిగుబడి రెట్టింపు చేశాడు. సేంద్రియ విధానాలను పాటించి, అధిక దిగుబడులను సాధించిన వెంకటరెడ్డి, ప్రపంచ మేధోహక్కుల సంస్థ (వైపో)ను మెప్పించి 2008లో 28 ఐరోపా దేశాల్లో పేటెంట్లు పొందాడు.

అమెరికా మాజీ అధ్యక్షుడు జార్జి బుష్ హైదరాబాద్ సందర్శనకు వచ్చినప్పుడు వెంకట్ రెడ్డితో మాట్లాడాడు. వ్యవసాయ శాస్త్ర వేత్తలు నార్మన్‌బోర్లాగ్, ఎం.ఎస్. స్వామినాథన్లు వెంకటరెడ్డి వ్యవసాయంలో అనుసరిస్తున్న మెళకువలను అడిగి తెలుసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ద్రాక్ష రైతు అభివృద్ధి సంఘం అధ్యక్షుడిగా, జాతీయ పరిశోధన సంస్థ పుణే విభాగంలో సభ్యుడిగా ఉన్నాడు. పద్మశ్రీ పురస్కారం – భారత ప్రభుత్వం, ఆదర్శ రైతు పురస్కారం, 2006, ద్రాక్షరత్న అవార్డు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 1990 చేత అందుకున్నారు.

ఇటీవల మన్ కీ బాత్ ప్రోగ్రామ్‌లో మన భారతదేశ ప్రధాని, శ్రీ నరేంద్రమోడీ గారు డి–విటమిన్ పుష్కలంగా లభించే వరి, గోధుమలను సేంద్రీయ పద్ధతిలో సాగు చేసారని, తద్వారా మన తెలుగుజాతి ఖ్యాతి పెంచారనీ ప్రస్తావించడం జరిగింది. ❋

**లబ్ధ ప్రతిష్టులైన రెడ్డి బంధువుల వివరాలను మాకు వాట్సాప్ ద్వారా 9160205677 పంపండి.**

# మన రెడ్డి చరిత్ర

సేకరణ: నల్లా సాయి రెడ్డి

రెడ్డి రాజవంశం యొక్క మొదటి రాజు ప్రోలయ వేమా రెడ్డి. వేమారెడ్డి 1325-1353 మధ్యకాలంలో రాజ్య పాలన చేశాడు. వీరి రాజధాని మొదట అద్దంకి. తరువాత కొండవీడు. కాకతీయ సామ్రాజ్యం 1323లో పతనమయ్యింది. అప్పుడు, అనగా 1324-25 కాలంలో, కాకతీయ సేనానులలో ఒకడైన ప్రోలయ వేమారెడ్డి స్వతంత్రంగా కందుకూరు మొదలు గోదావరి తీరంవరకు తన రాజ్యాన్ని అద్దంకి రాజధానిగా స్థాపించాడు.



రెడ్డి రాజవంశానికి మూలపురుషుడు దొంతి అల్లారెడ్డి అని క్రీస్తుశకం 1225 ప్రాంతంలో దండకాలలో వ్రాయబడినది. కొండవీటి కైఫియ్యత్తులో రెడ్డి రాజ్య సంస్థాపకులు'' దొంతి ''వంశస్తులుగా చెప్పబడుతుండగా... ఎర్రాప్రగడ మరియు శ్రీనాధుడు మాత్రం దేసటి వేమా అని సంభోదించడం జరిగింది.

శ్రీశైలంలో వీరశిరో మండపంలో మాత్రం వెల్లశిరి గోత్రంగా తెలుస్తుంది. మన రెడ్డి రాజుల శిలాశాసనాలు, వివిధ ఆధారాలను అనుసరించి, దాదాపుగా 99 సం॥ల పాటు పరిపాలన సాగించారని తెలుస్తుంది. ఈ రాజులలో మొదటివారు ప్రోలయ వేమారెడ్డి. రెడ్డి రాజుల పేర్లలో కోమటి వేమా అనే పదాలు ఎక్కువగా కనిపిస్తాయి.

దొంతి అల్లారెడ్డి కాలంలో కోమటి వేముడు ఉండేవాడు. ఇతను అరణ్యాలలో తిరుగుతూ సిద్ధులను సేవిస్తూ... సాధించుకున్న పరుషవేది ఉండేది. ఇది ఏ లోహానికి తాకించినా బంగారంగా మారుతుంది. దీనిని అల్లారెడ్డి తీసుకున్నందుకు దిగులుతో మంటల్లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కొన్నాళ్ల తరువాత కలలో కనిపించి, కోమటి అనే తన కులంపేరు అల్లారెడ్డి వంశస్తులు పెట్టుకోవాలని, లేనిచో సర్వనాశనానికి దారితీస్తుందని హెచ్చరించారని స్థానిక చరిత్ర తెలియజేస్తుంది.

ప్రోలయవేమా రెడ్డి క్రీ.శ. 1325లో రెడ్డి పాలన ఆరంభించి తన తమ్ముడు మల్లా రెడ్డిని సైన్యాధ్యక్షుడుగా నియమించు కున్నాడు. రైతు పరిస్థితులు తెలిసిన రాజుకావడం చేత వ్యవసాయం, వ్యాపారం అభివృద్ధి చెందింది.

మోటుపల్లి ఓడరేవు ద్వారా వజ్రాలు, నగలు, బట్టలు వ్యాపారం జరిగేది. అద్దంకిని

రాజధానిగా చేసుకొని రాజనీతి, యుద్ధనీతితో 84 కోటలుగా తన రాజ్యాన్ని విస్తరించారు. 1 3 2 5 లో బహమనీ సుల్తానుల దండయాత్ర తిప్పికొట్టి మోటుపల్లి ఓడరేవును కైవసం చేసుకొని విజయం చేకూర్చాడు మల్లా రెడ్డి. మల్లవరం శాసనం ద్వారా సీతారామచంద్రస్వామి విగ్రహాలను మల్లారెడ్డి ప్రతిష్టించినట్లు తెలుస్తుంది. ఈయన ఆస్థానంలో ఎర్రాప్రగడ ఆస్థాన కవిగా ఉండేవారు. ఎర్రన రచనలన్నీ వేమారెడ్డి ఆస్థానంలో ఉండగానే సాగాయి. ప్రోలయవేమారెడ్డి ఆస్థానకవిగా ఉన్న ఎర్రాప్రగడ ఆంధ్రమహాభారతాన్ని ఇక్కడే పూర్తిచేశాడు. ఎర్రన హరివంశం వ్రాసి, ప్రోలయావేమా రెడ్డికి అంకితమిచ్చారు.

వేమారెడ్డి రైతులు, పశువుల కాపరులతో ఒక పెద్ద సైన్యాన్ని సమకూర్చుకున్నాడు, గెరిల్లా యుద్ధం అనుసరించారు. తుగ్లక్ సైన్యం యొక్క జనరల్ ను వేమారెడ్డి వెంబడించాడు, మాలిక్ మక్బుల్ వరంగల్ కోటకు చేరెను, అప్పుడు కాపయ నాయకుడు దండెత్తి, చేజిక్కించుకున్నారు. శ్రీశైలం , అహోబిలం క్షేత్రాలలో పాతాళగంగ నుండి స్వామివారి పాదాలచెంతకు మెట్లమార్గం కట్టించారు. ప్రోలయవేమా రెడ్డి రాజ్యం కృష్ణానది, కందుకూరు తూర్పుతీరం వరకు విస్తరించి ఉండేది. ధరణికోట, చందోలు, వినుకొండ, బెల్లంకొండ, కొండవీడు దుర్గాలు ముఖ్యమైనవి. మల్లా రెడ్డి కందుకూరు దుర్గానికి ఆధిపత్యం చేసేవాడు. రామతీర్థంకు చీమకుర్తిలో అగ్రహారాలు ఇచ్చారు. 1353లో ఉబ్బసం వ్యాధితో... అనపోతారెడ్డికి రాజ్యభారాన్ని అప్పగించి స్వర్గస్తులయ్యారు. **తరువాతి వచ్చే సంచికలో...**

## ఇంత లెక్కలోస్తేగానీ... కొలువు రానట్లేగా...

**కులాల వారీగా జనాభా వివరాలు**

| జిల్లా | ఎస్సీ | ఎస్టీ | బీసీ | ఓసీ | మైనార్టీ | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| ఆదిలాబాద్- | 5,30,471 | 5,79,842 | 13,60,702 | 3,55,695 | 3,27,575 | 28,26,710 |
| హైదరాబాద్ | 4,04,070 | 75,208 | 13,36,245 | 19,80,580 | 17,88,326 | 37,96,103 |
| కరీంనగర్ | 7,81,312 | 1,29,347 | 24,08,627 | 5,23,298 | 2,83,518 | 38,42,584 |
| ఖమ్మం | 4,85,454 | 6,83,977 | 10,24,063 | 4,31,936 | 2,03,925 | 26,25,430 |
| మహబూబ్ నగర్ | 8,14,360 | 4,22,601 | 24,95,895 | 5,53,936 | 3,83,385 | 42,86,792 |
| మెదక్ | 6,12,749 | 1,97,227 | 18,39,506 | 4,44,679 | 4,00,358 | 30,94,161 |
| నల్గొండ | 6,98,894 | 4,30,956 | 19,47,459 | 5,21,928 | 2,29,662 | 35,99,237 |
| నిజామాబాద్ | 3,90,163 | 2,17,059 | 14,08,505 | 4,54,089 | 4,14,666 | 24,69,816 |
| రంగారెడ్డి | 9,55,430 | 2,89,415 | 27,71,320 | 21,29,498 | 9,70,153 | 61,45,663 |
| వరంగల్ | 6,87,255 | 5,76,656 | 19,69,534 | 4,17,219 | 2,52,142 | 36,50,664 |
| మొత్తం | 63,60,158 | 36,02,288 | 1,85,61,856 | 78,12,858 | 52,53,710 | 3,63,37,160 |
| శాతం | 17.50 | 9.91 | 51.08 | 21.50 | 14.46 | 100 |

ఆ మధ్య తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేసి, ఒకే రోజు కులగణన సర్వే నిర్వహించి, కులాలవారీగా ఎంతమంది జనాభా, జిల్లాలలో నివసిస్తున్నారు అనేది అధ్యయనం చేసిన మీదట ప్రతిష్టాత్మకంగా ఈ లెక్కలను పేపర్‌లోకి ఎక్కించింది

ఈ మొత్తం లెక్కల్లో నాకు అర్థం అయింది శాతం అంటే 114 కి చేయాలని, మొత్తం ఎంత చేయాలంటే, తోచిన సంఖ్య వేయాలని...కావాలంటే మీరు లెక్కలేయండి..డిటిపిలో తప్పు అనకండి... ఎందుకంటే...ఇచ్చిన లెక్కలే..అచ్చొత్తుతారు. ❋

# కేంద్రసాహిత్య అకాడమీ అవార్డుకు మన రెడ్డి బిడ్డ

2020 సంవత్సరానికి మొత్తం 20 మందికి సాహిత్య అకాడమీ అవార్డులను ప్రకటించింది. తెలుగులో దిగంబర విప్లవ కవిగా సాహితీ ప్రపంచంలో గుర్తింపు పొందిన నిఖిలేశ్వర్‌ను ఈ ఏడాది కేంద్రం సాహిత్య పురస్కారం వరించింది. ఆయన రచించిన అగ్నిశ్వాసకుగాను ఈ పురస్కారం లభించింది.

నిఖిలేశ్వర్ అసలు పేరు కుంభం యాదవరెడ్డి. ఆయన కలం పేరు నిఖిలేశ్వర్. దిగంబర కవుల్లో ఒకరిగా పేరుపొందారు. యాదవరెడ్డి. కవిగానే కాకుండా అనువాదకుడిగా, కథకునిగా విమర్శకునిగా ప్రజాదృక్పథం గల రచనలను చేశారు. 1956 నుండి 1964 వరకు తన అసలు పేరు మీదే వివిధ రచనలు చేశారు. 1965 నుండి తన కలం పేరుని నిఖిలేశ్వర్‌గా మార్చుకొని, దిగంబర విప్లవ కవిగా సాహితీ ప్రపంచంలో విరజిల్లారు.

దిగంబర కవులలో ఒకరిగా, 1965 నుండి 1970 వరకు మూడు సంపుటాల దిగంబర కవిత్వమును ప్రచురించారు. సాహిత్యం స్థబ్దుగా ఉన్న రోజుల్లో ఉవ్వెత్తున ఎగిసిపడే కెరటాలను సృష్టించిన దిగంబర కవిత్వం మనిషిలో అసలైన తత్వాన్ని చూపించేదే ఈ కవిత శైలి.

విప్లవ రచయితల సంఘం (విరసం) కి వ్యవస్థాపక కార్యదర్శిగా (1973) వ్యవహరిస్తూ, విప్లవ కవిత్వం వ్రాయడమే కాకుండా పౌర హక్కుల ఉద్యమంలో పాల్గొన్నందుకు గాను పిడియాక్ట్ కింద అరెస్ట్ చేసింది.

ఆ తరువాత జన సాహితి సాంస్కృత సమాఖ్యకి వ్యవస్థాపక కార్యకర్త (1979-1982), ఓ.పి.డి.ఆర్., గ్రామీన పేదల సంఘం, ఇండియా-చైనా ఫ్రెండ్షిప్ సంఘం, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడిరేషన్ మొదలగు వాటిలో భాగస్వాములు.

1969 లో 'పోయెట్' ఇంగ్లీష్ పోయెట్రీ మంత్లీ - మద్రాస్ అనే ప్రత్యేక సంచికకు గెస్ట్ ఎడిటర్‌గా వ్యవహరించి దిగంబర కవిత్వాన్ని ఆంగ్లంలోకి అనువదించారు. 1980 నుండి 1982 వరకు తెలుగు సాహిత్య మాస పత్రిక ప్రజా సాహితి కి సంపాదకులుగా వ్యవహరించారు.

1991లో రంజని, ఎజి ఆఫీసు వారు ప్రచురించిన సంపుటి కి సంపాదకులు గా వ్యవహరించి, విశ్వకవిత భాగము లో తెలుగు భారతీయ కవిత పేరున వివిధ భారతీయ భాషలలో ఉన్న కవితలను తెలుగు లోకి తర్జుమా చేశారు. హిందీ మరియు ఆంగ్లం లో వ్రాసిన వివిధ కవితలు టైమ్స్ ఆఫ్ ఇండియా, హిందుస్తాన్



టైమ్స్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, డెక్కన్ క్రానికల్, ది ఇల్లస్ట్రేటడ్ వీక్లీ ఆఫ్ ఇండియా, ధర్మయుగ్ సారిక, స్వతంత్ర వార్త, లోక్‌మత్ సమాచార్ మొదలగు పత్రికల్లో ప్రచురితమయ్యాయి.

తెలుగు, హిందీ మరియు ఆంగ్లం లో నిఖిలేశ్వర్ వ్రాసిన కవితలు ఆల్ ఇండియా రేడియో, ఈ-టివి మొదలగు మాధ్యమాలలో ప్రసారమయ్యాయి. ఫెలోషిప్

1985 – ధ్వన్యలోక, మైసూర్, కర్ణాటక. 1992 నుండి 1997 వరకు కేంద్ర సాహిత్య అకాడమీ లో తెలుగు అడ్వైసరీ బోర్డ్ మెంబర్ గా వ్యవహరించారు.

1969, జాతీయ సాహిత్య సదస్సు, కలకత్తా, 1971 – అఖిల భారత కవితా సమ్మేళనం, జలంధర్ 1982 – ఓ.పి.డి.ఆర్, బొంబాయి, 1985 – మైసూర్, కర్ణాటక, 1987 – భోపాల్ భారత్ భవన్, 1987 – హైదరాబాద్ సెంటర్ల యూనివర్శిటీ, హైదరాబాద్, 1987 – దక్షిణ భారత్ హిందీ ప్రచార సభ, 1988 – నర్సాపూర్ కాలేజ్, 1988 – ఎస్.వి. యూనివర్సిటీ, తిరుపతి, 1989 – ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్

1991 – ఆంధ్ర యూనివర్సిటీ, విశాఖపట్నం, తెలుగు యూనివర్సిటీ, హైదరాబాద్, 1988, 1994, 1995, 1996 – కేంద్ర సాహిత్య అకాడమీ, 1995 – కేంద్రీయ హిందీ సంస్థాన్, ఎస్.కె. యూనివర్సిటీ, అనంతపురం, కొచ్చిన్ యూనివర్సిటీ, 1997 – గోవా యూనివర్సిటీ, 1998 – పద్మావతి ఉమెన్స్ యూనివర్సిటీ, తిరుపతి

2001 – కవి సమ్మేళన, కొనార్క్–భువనేశ్వర్, 2002 – ఇన్స్టిట్యూట్ మెనెజెస్ బ్రాగన్జా, గోవా, 2003 – కవి సమ్మేళన, అహ్మదాబాద్, గుజరాత్, 2003 – ఆంధ్ర యూనివర్సిటీ, విశాఖపట్నం, 2004 – ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్, 2005 – తెలుగు యూనివర్సిటీ, హైదరాబాద్, 2008 – సిద్దార్ధ పి.జి సెంటర్, విజయవాడ, 2010 – హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (అకడమిక్ స్టాఫ్ కాలేజీ), 2010 – ఉస్మానియా యూనివర్సిటీ ఉమెన్స్ కాలేజ్, హైదరాబాద్, 2011 – తుంచన్ లిట్రరీ ఫెస్టివల్, తిరూర్, కేరళ,

2012 – ఇన్స్టిట్యూట్ మెనెజెస్ బ్రాగన్జా, గోవా, 2012 – భిలాయ్ తెలుగు సాహితి, భిలాయ్ వాణి, ఛత్తీఘడ్, 2013 – కన్నడ డిపార్టమెంట్, కర్ణాటక యూనివర్శిటీ(ధర్వాడ్),

2013 – విశ్వ శ్రామిక చేతన, హుబ్లి, 2014 – సాహిత్య అకాడమీ, ఒంగోల్, 2015 – మహాత్మ గాంధీ యూనివర్శిటీ, నల్లగొండ, 2016, 2017 – అకడమిక్ స్టాఫ్ కాలేజీ, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్,

2018 – ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా సాహిత్య అకాడమీ, న్యూ ఢిల్లీ, 2018 – ఎస్.వి. యూనివర్సిటీ, తిరుపతి... ఇలా ఎన్నో సాహిత్య సమావేశాలలో పాల్గొని మనిషిలో సరైన కోణాన్ని బయటకు తెచ్చే విధంగా దిగంబర కవిత్వం విలువ తెలియజేసారు.

నిజాలు నిగ్గుదేలుస్తూ, ప్రతీ సామాజిక అంశాలపై చైతన్యం కలిగించే విధంగా దిగంబర కవిత్వం రాసిన యాదవ రెడ్డిగారిని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వరించడం, ఆ అవార్డుకే సరియైన గౌరవం లభించినట్లు...

ఆనాటి సమాజంలో వివిధ కోణాలపై చైతన్యం కలిగించేందుకు రాసే, రచయితలు, కవులు ఇకనైనా... అగ్రవర్ణం అని ముద్రవేసి,ప్రభుత్వ పథకాలకు, రాయితీలకు మరియు సంక్షేమానికి దూరమై... తిండికి దిక్కులేని రెడ్డి బిడ్డల వ్యధపై సాహిత్య రూపాలలో మన వ్యధలను కూడా వ్రాయాలని రెడ్డి జాగృతి అభిలాషిస్తుంది. ❊

# బంధనాలు ఆపలేని అల – రెడ్డి జాగృతి అసెంబ్లీ ముట్టడి

డిసెంబర్ 27, 2016 సైలెంట్‌గా తనపని తాను చేసుకుంటూ, తన కుటుంబం ఖర్చుల వరకు ఆలోచించి లెక్కలు రాసుకొని, పొదుపుతో బ్రతుకుతున్న రెడ్డి..ఇన్నాళు గా తనలో దాచుకున్న వేదనను, తన వారికి అన్ని రంగాలలో జరుగుతున్న అన్యాయాలను గురించి, అట్టుడికి పోయిన అగ్ని పర్వతం విస్ఫోటనం జరిగితే...ఇలాగే ఉంటుంది అని తెలిసొచ్చిన రోజు.

ఇందిరాపార్క్ వద్ద ఉదయం మొదలైన “జై రెడ్డి” నినాదాలు...ఆ రోజు వరకు మంత్రివర్యులను కలిసి వినతిపత్రాలు సమర్పించడం...సైలెంట్‌గా వెళ్లి మళ్లీ తమ రోజువారి పనులలో నిమగ్నమయ్యే రెడ్డి బిడ్డలనే చూసిన అనుభవంతో ఉన్న అధికారాల మధ్య మన నినాదాలు చెవులకు సోకలేదు.

మధ్యాహ్న సమయం వరకు నినాదాలు, ర్యాలీ వరకు మాత్రమే ప్రశాంతత చూసి, న్యూస్‌పేపర్ కవరేజ్



కోసం చేసే ధర్నాలనే తక్కువ అంచనాల మధ్య... పోలీసుల పహారాలతో, ముళ్లకంచెల బార్డర్‌తో ఆపేయవచ్చు అనుకున్నంత ప్రశాంతంగానే సాగింది.

కానీ, కొద్ది కొద్దిగా తీవ్రస్థాయికి చేరుకుంటుందని తెలిసి, అసెంబ్లీ ముట్టడి కోసం కెరటం ముంచుకు రాబోతుంది అనే సూచనలు అందడంతో పోలీస్‌లు అలర్ట్ అయి...ఫినిషింగ్ ముళ్ల తీగకు ఇవతల వరకు వలయంలా నిలిచారు. అసెంబ్లీ రూట్ బ్లాక్ చేస్తున్నట్లు జై రెడ్డి నినాదాలతో పాటు మాకు కావాలి రిజర్వేషన్లు... మాకు సంక్షేమ పథకాలు అందించాలని...నినాదాలు చేస్తూ, రెడ్డి యువనాయకుల సారథ్యంలో అసెంబ్లీ ముట్టడికి కదిలిన రెడ్డి కొదమ సింహాలను నిలువరించడానికి శతవిధాల ప్రయత్నాలు జరిగాయి.

ఇది ఒక కదలిక...ఇక ముందు మమ్మల్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండమన్నట్లుగా ఇచ్చే ఒక అల్టిమేటం... ఇక ముందు ఎన్నో రెట్ల మహోన్నత శక్తిగా కదిలిరానున్నామని తెలియజేయడానికి ఈ అసెంబ్లీ ముట్టడి ఒక సూచన మాత్రమే...పోలీసులు లాఠీలు ఝళిపించారు ...అడ్డుపడ్డారు...అడ్డుకున్నారు. అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నిస్తున్న రెడ్డి బిడ్డలను పట్టి వ్యాన్‌లోకి ఎక్కించారు...అయినా, నినాదాలను ఆపలేక పోయారు.

మొత్తం అసెంబ్లీ ముట్టడిలో పాల్గొన్న



నాయకులను, రెడ్డి యువకిశోరాలను రెండు గ్రూపులుగా విడగొట్టి, ఒక బృందాన్ని గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌కు, మరో బృందాన్ని నాంపల్లి స్టేషన్‌కి తరలించారు. అయినా, సరే స్థలం మారిందే కానీ, నినాదాల హోరు అణచలేక పోయారు. ఇంతకాలం మన మౌనాన్ని, మానవత్వాన్ని మన తెలియనితనంగా, అమాయకత్వంగా భావించిన వారందరికి, ఈ అసెంబ్లీ ముట్టడి వార్తా కథనాలతో,

పోరాటానికి సిద్ధం కావలసిన సమయం వచ్చిందని సంకేతం అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బుట్టెంగారి మాధవ రెడ్డి మాట్లాడుతూ...రెడ్డి కులస్తులలోని నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ కార్యక్రమాలలో ఎటువంటి లబ్ధి చేకూరక అందరి నిర్లక్ష్యానికి గురవుతూ ఉన్నారని అవేదన వ్యక్తం చేశారు. రెడ్డిల్లోని నిరుపేదలను గుర్తించి, విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో పిట్ట శ్రీనివాస రెడ్డి, బద్దం భాస్కర్ రెడ్డి, కరుణాకర్‌తో పాటు రెడ్డి జాగృతి ముఖ్యనాయకులు పాల్గొన్నారు. ※



## మీ గొంతుకై ప్రశ్నించేందుకు మేమున్నాం: రెడ్డి భరోసా యాత్ర

"ఆత్మహత్యలు వద్దు – ఆత్మగౌరవం ముద్దు" అనే నినాదంతో గ్రామ స్థాయిలో నివసిస్తున్న రెడ్డి కుటుంబాల పరిస్థితులను అధ్యయనం చేయడా నికి, రెడ్డి విద్యార్థులు, యువత, రైతులు ఆత్మహత్యలు రోజుకి పెరిగిపోతున్న నేపథ్యంలో వారికి మేమున్నామని భరోసా కల్పిస్తూ "రెడ్డి జాగృతి" ఆధ్వర్యంలో నిజామాబాద్ నుండి రెడ్డి అధ్యయన – రెడ్డి భరోసా యాత్ర పేరుతో బస్ యాత్ర ప్రారంభించారు. నిజామాబాద్ నుండి ఉదయం 8 గంటలకు మొదలైన రెడ్డి అధ్యయనం, రెడ్డి భరోసా యాత్ర మోహాల్ గ్రామం మీదుగా ముల్లంగికి చేరుకుంది. రెడ్డి భరోసా యాత్రకు స్వాగతం పలకడానికి ప్రతీ గ్రామంలో రెడ్డి బంధువులు ఆత్మీయ స్వాగతం పలికారు.ప్రతి గ్రామంలో ఉన్న రెడ్డి బంధువులను కలుసు కొని రెడ్డి జాగృతి బృందం లక్ష్యాలను నిరుత్సాహ పడవద్దని ...రైతు బాంధవులకు మేము న్నామని భరోసా కల్పిస్తూ.. మీ తరుపున మేము నిలుస్తామని ధైర్యాన్నిస్తూ ముందుకు సాగింది. నిజామాబాద్ జిల్లాలో గల తెలంగాణ యూనివర్సిటీ...





(తరువాత భాగం 41వ, పేజీలో....)

# రెడ్డి రాజుల వైభవ ప్రతీక – కొండవీడు కోట

గుంటూరు నగరానికి 12 మైళ్ల దూరంలో ఉన్న ఈ ప్రదేశానికి చక్కటి రోడ్డు మార్గం అందుబాటులో ఉంది. 14వ శతాబ్దంలో రెడ్డి రాజుల పాలనలో ఈ చారిత్రిక కట్టడాన్ని నిర్మించారు. ఈ కోటలో మొత్తం 21 నిర్మాణాలున్నాయి.

ప్రాచీన చరిత్ర, సంపదలకు నిలువెత్తు సాక్ష్యం కొండవీడు కోట. 1700 అడుగుల ఈ గిరిదుర్గం శత్రు దుర్భేద్యంగా ప్రసిద్ధి చెందింది. కొండవీడును శత్రుదుర్భేధ్య రాజ్యంగా తీర్చిదిద్దడమేగాకుండా, ప్రజాకాంక్ష పాలనను కొనసాగించిన ఘనత రెడ్డిరాజులది. వారు కొండవీడుకోటను రాజధానిగా చేసుకుని క్రీ.శ. 1325 నుంచి 1420 వరకు పరిపాలించారు. రాజ్యాన్ని ఉదయగిరి నుంచి కటక్ వరకు విస్తరింపజేసిన పరాక్రమ ధీరులు. రెడ్డిరాజుల పాలనాకాలం వ్యాపార, సంగీత, సాహిత్య, నాట్యాలకు సువర్ణయుగంగా భాసిల్లింది.


## అద్భుత నిర్మాణ శైలి

కోట నిర్మాణశైలి అద్భుతంగా ఉంటుంది. గిరి దుర్గం చుట్టూ ఉన్న ప్రాకారం పొడవు 20 కిలోమీటర్లు. ప్రతి కొండ శిఖరాన్నుండి మరో కొండ శిఖరాన్ని తాకుతూ కొండవీడు కోటలోని అన్ని శిఖరాలను, మధ్యలో వచ్చే బురుజులను కలుపుతూ ప్రాకారం ఉంది. శత్రువులు చొరబడకుండా రెండు కొండలను కలుపుతూ 50 అడుగుల ఎత్తు, వెడల్పు ఉండేలా మట్టికట్టను నిర్మించారు. కొండ దిగువన చుట్టూ భారీ కందకాలను ఏర్పాటు చేసి వాటి నిండా నీటిని నింపి మొసళ్ళను వదిలి అగడ్తగా రూపొందించారు. ప్రాకారం మధ్యలో అనేక నిర్మాణాలను రెడ్డిరాజులు అద్భుతంగా తీర్చిదిద్దారు. కోట రక్షణ కోసం కొండల అంచున 24 బురుజులను నిర్మించి సైనికులను కాపలాగా ఉంచేవారు. బురుజుల్లో ప్రధానమైనవి తారా బురుజు. దీనినే చుక్కల బురుజుగా వ్యవహరిస్తారు. వీటి తరువాత మహాద్వారం వైపున ఉన్న జెట్టి, నెమళ్ళబురుజు, రమణాల్ బురు జు, సజ్జామహల్, బా–ఖిల్లా బురుజు, మిరియాలచట్టు బురుజులు ముఖ్యమైనవి. కొండలపైనే రాజు, రాణిల కోటలు, ధాన్యాగారం, వజ్రాగారం, కారాగారం, అశ్వ, గజ శాలలు, నేతి కొట్టు, తీర్పుల మందిరాలను ఏర్పాటు చేశారు. అద్భుత కోట నిర్మాణం కొండలపై రాజప్రాసాదాలలో నివసించే వారికి, సైనికులకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా ముత్యాలమ్మ, పుట్టాలమ్మ, వెదుళ్ళ చెరువులు తవ్వించారు. వర్షాలు కురిసినప్పుడు ఒక దాని తరువాత ఒకటి నిండేలా వాటిని మలచడం, ఎక్కువైన నీటిని బయటకు పంపేందుకు మత్తిడిని (తూము) నిర్మించడం విశేషం.

కొండవీడులో అన్నిటికన్నా ఆసక్తిని కలిగించేవి ఇక్కడి బావులు.... ఇంత ఎత్తైన కొండపై ఇంతింత లోతు బావుల్ని ఎలా తవ్వించారన్నది ఊహకందదు...వీటి నుంచి నీళ్లు తోడేందుకు చాలా పొడవైన చాంతాళు వాడేవారు. అందుకే 'కొండవీటి చాంతాళ్లు' అన్న నానుడి వచ్చింది.

## అద్భుత శిల్పసంపద :

కొండవీడు రెడ్డి రాజులు నిర్మించిన గోపీనాథస్వామి దేవాలయాన్నే కత్తులబావి, చీకటి కోనేరు అని పిలుస్తారు. వెన్నముద్దల బాలకృష్ణుని విగ్రహం తొలిగా ప్రతిష్టించింది గోపీనాథస్వామి ఆలయంలోనే. కొండవీడు ప్రాంతంలో ఉన్న అపార శిల్ప సంపద నాటి అద్భుత కళలకు ప్రతీకలు. ఎక్కడ చూసినా రాతి శిల్పాలు, దేవతామూర్తుల విగ్రహాలు, విశిష్ట కట్టడాలు ఆకట్టుకుంటాయి. గ్రామాల్లో, పంట పొలాల్లో దేవతా, నంది విగ్రహాలు ఇప్పటికీ వెలుగు చూస్తూనే ఉన్నాయి.



దేవాలయాలుకొండవీడు కొండలపై, దిగువన రెడ్డిరాజులు ఎన్నో ఆలయాలను నిర్మించారు. కొండలపై లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం, బల్లుమోర వెంకటేశ్వరస్వామి ఆలయం, మశీదు, దర్గాకొండ, దిగువన కొత్తపాలెంలోని వీరభద్రస్వామి ఆలయం, కొండవీడులోని రామలింగేశ్వరస్వామి ఆలయం, కోట గ్రామం పరిధిలోని గోపీనాథస్వామి దేవాలయం, ఫిరంగిపురం మండలం అమీనాబాద్ కొండపై ఉన్న మూలాంకురేశ్వరి అమ్మవారి ఆలయాలు ప్రధానమైనవి.

## చారిత్రక మూలాలు :

కాకతీయుల సామ్రాజ్యం ముగిశాక తెలుగు గడ్డను రక్షించుకునేందుకు కాకతీయ సామ్రాజ్యంలో సామంతులుగా ఉన్న 74 మంది రాజులు ఏకతాటిపై ఉండి ముస్లిం పాలకుల చెర నుంచి కోస్తా ఆంధ్ర విముక్తికి ప్రతినబూనారు. రెడ్డి రాజులలో ప్రథముడు ప్రోలయ వేమారెడ్డి రెడ్డి రాజులలో ప్రథముడు.ఇతను తొలుత సా.శ.పూ. 1325లో అద్దంకిని రాజధానిగా చేసుకుని స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పాటు చేసుకుని 1353 వరకు పరిపాలించాడు.

ఆ తరువాత అతని కుమారుడు అనపోతారెడ్డి సా.శ.పూ. 1353 నుండి 1364 వరకు రాజ్యపాలనను చేపట్టినట్లు తెలుస్తుంది. శత్రుమూకలు తరచూ అతని రాజ్యంపై దాడులు చేస్తుండడంతో రాజధానిని కొండవీడుకు తరలించి రెండో రాజధానిగా చేసుకుని పాలన సాగించాడని తెలుస్తుంది.

అనపోతారెడ్డి కొండవీడును శతృదుర్భేధ్యమైన గిరిదుర్గంగా మలచిన ఘనత అనపోతారెడ్డికి దక్కుతుంది. ఆ తరువాత అనపోతారెడ్డి తమ్ముడు అనవేమారెడ్డి సా.శ.పూ.1364 నుండి 1386 వరకు రాజ్యాధికారం చేపట్టి

కృష్ణా, ఉభయ గోదావరి, విశాఖపట్నం జిల్లాలను జయించి రాజ్య విస్తరణ గావించాడు. తిరిగి పినతండ్రి అనవేమారెడ్డి మరణానంతరం అనపోతారెడ్డి కుమారుడు కుమారగిరిరెడ్డి సా.శ.పూ. 1386 నుండి 1402 వరకు పరిపాలించి కొండవీడు రాజ్యాన్ని ఉదయగిరి నుంచి ఒడిశాలోని కటక్ వరకు విస్తరించాడు.

అనవేమారెడ్డి కుమారుడు పెదకోమటి వేమారెడ్డి సా.స.పూ. 1402 నుండి 1420 వరకు పరిపాలించినట్లుగా తెలుస్తుంది.ఇతని పరిపాలనా కాలంలో సాహిత్యానికి, కళలకు పెద్దపీటవేసి ఆదరించినట్లుగా తెలుస్తుంది. ఈ కాలాన్ని స్వర్ణయుగమని చెప్పవచ్చు. శ్రీనాథ కవి ఇతని ఆస్థానంలో విద్యాధికారిగా పనిచేశాడని తెలుస్తుంది.సా.శ.పూ 1420 నుండి 1424వరకు రాచవేమారెడ్డి పరిపాలించాడు. విజయనగర రాజులు కొండవీడును హస్తగతం చేసుకున్నారు.

## కొండవీడుకు పూర్వ వైభవం..

కొండవీడును ప్రపంచ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పూనుకుంది. 2007లో ఘాట్‌రోడ్ నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2015లో ఘాట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభయ్యాయి. మరో రెండు నెలల్లో ఘాట్‌రోడ్డు నిర్మాణ పనులు పూర్తికానున్నాయి. ఘాట్ రోడ్డు నిర్మాణం పూర్తయిన తరువాత కొండలపైన చదునుగా ఉన్న 2 వేల ఎకరాలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వ పర్యవేక్షణలో కొండవీడు ఉత్సవాలను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పర్యాటక శాఖ కోట వద్ద ముఖద్వారాన్ని, మెట్ల మార్గం వద్ద సమాచార కేంద్రాన్ని నిర్మించింది. దేవాదాయ, ఆర్అండ్‌బీ, పురావస్తుశాఖలు వివిధ అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నాయి.

## కొండవీడు మార్గాలు ఇలా..

కొండవీడుకోట యడ్లపాడు మండలం పరిధిలో ఉంది. ఈ కోటను చేరుకోవడానికి రెండు ప్రధాన మార్గాలు ఉన్నాయి. చిలకలూరిపేట - గుంటూరు మధ్య జాతీయ రహదారి నెం.5 నుంచి బోయపాలెం, చెంఘీజ్‌ఖానపేట మీదుగా కొండవీడుకు చేరుకోవచ్చు.

గుంటూరు - నరసరావుపేట మార్గంలో ఫిరంగిపురం నుంచి  కొండవీడు చేరేందుకు మరో మార్గం ఉంది. ప్రస్తుతం చిలకలూరిపేట నుంచి కొండవీడు మీదుగా ఫిరంగిపురంకు పల్లెవెలుగు ఆర్టీసీ బస్సులు ఉన్నాయి. కొండవీడుకు ప్రైవేటు వాహనాల ద్వారా వెళ్లి మెట్లమార్గం ద్వారా కొండపైకి ఎక్కేందుకు అవకాశం ఉంది. జాతీయ రహదారి నెం.5కు సుమారు పది కిలోమీటర్ల దూరంలో కొండవీడుకోట ఉంది.

రెడ్డి హక్కుల సాధన కోసం పోరాటం చేస్తూనే, రెడ్ల వారసత్వ సంపదగా నిలచిన చారిత్రక ప్రదేశాలను, రెడ్డి రాజుల చరిత్ర తార్కాణాలను పరిరక్షిస్తూ, భావితరాలకు రెడ్ల చరిత్ర మహోన్నతుల గురించి తెలిపేదిశగా అడుగులు వేస్తుంది. అందులో భాగంగానే రెడ్డి జాగృతి వెబ్‌సైట్ ద్వారా రెడ్ల చరిత్రను, మరియు లబ్ధప్రతిష్టులైన రెడ్డి మహామనుషుల గురించి తెలియజేస్తుంది. అంతే కాదు...కొండవీడు కోటపై 2018 స్వాతంత్ర దినోత్సవం జరుపుకొని యువత దృష్టి చారిత్రక అంశాలవైపు నిలపే ప్రయత్నం చేసింది. ఇదే రోజు రెడ్డి వారసత్వ వారోత్సవాలు ప్రారంభించి, యువతకు రెడ్డి చారిత్రక విషయాలు తెలియజేయడంలో మేము సైతం...కదలడం జరిగింది.

# మన రెడ్డి ప్రముఖులు (నాటి నుండి నేటి దాక)

## రెడ్డి రాజులు

ప్రోలయ వేమా రెడ్డి
అనపోతా రెడ్డి
అనవేమా రెడ్డి
కుమారగిరి రెడ్డి
పెదకోమటి వేమారెడ్డి
రాచ వేమారెడ్డి

## యోధులు

గోన బుద్దా రెడ్డి
నాయకురాలు నాగమ్మ
ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి
గాదె చిన్నప రెడ్డి
పొణక కనకమ్మ
వేమన

## రాజకీయ ప్రముఖులు

డా॥ నీలం సంజీవరెడ్డి
కె. సి. రెడ్డి
బెజవాడ గోపాల రెడ్డి
కాసు బ్రహ్మానంద రెడ్డి
మర్రి చెన్నా రెడ్డి
భవనం వెంకట్రామి రెడ్డి
కోట్ల విజయభాస్కర రెడ్డి
నేదురుమల్లి జనార్ధన రెడ్డి
డా॥ వై.యస్ రాజశేఖర రెడ్డి
కె.వి రఘునాధ రెడ్డి
పులి వెంకట రెడ్డి
కడప కోటి రెడ్డి
కొండా వెంకట రంగా రెడ్డి
బెజవాడ రామచంద్రా రెడ్డి
తరిమెల నాగిరెడ్డి
పుచ్చలపల్లి సుందరయ్య
చంద్ర పుల్లా రెడ్డి
రావి నారాయణ రెడ్డి
బద్దం యల్లా రెడ్డి
నర్రా రాఘవ రెడ్డి
బీమిరెడ్డి నరసింహా రెడ్డి
సూరా పాపిరెడ్డి
బి.వి. సుబ్బారెడ్డి
రేబాల ధశరధరామి రెడ్డి
పిడతల రంగారెడ్డి
అగరాల ఈశ్వర రెడ్డి
కందుల ఓబుల్ రెడ్డి
పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి
ఎ.సి. సుబ్బారెడ్డి
రొండా నారప రెడ్డి
ఏరాసు అయ్యపు రెడ్డి
ఎలిమినేటి మాధవ రెడ్డి
పి. ఇంద్రా రెడ్డి
పి. జనార్ధన రెడ్డి
దిరిశాల వెంకట రమణా రెడ్డి
మాగుంట సుబ్బారామ రెడ్డి
వెదిరె రామచంద్రా రెడ్డి
కాసు వెంగళ రెడ్డి
దొడ్లా రామచంద్రా రెడ్డి
మద్దూరు సుబ్బారెడ్డి
మానుగుంట ఆదినారాయణ రెడ్డి

## సేవరంగం

కోత్వాల్ వెంకట రామారెడ్డి
డా॥ శివా రెడ్డి
బుడ్డా వెంగళ రెడ్డి
గుణంపల్లి పుల్లా రెడ్డి
తిక్కవరపు రామిరెడ్డి

## సాహిత్యరంగం

సురవరం ప్రతాప రెడ్డి
డా॥ కట్టమంచి రామలింగా రెడ్డి
దువ్వూరి రామిరెడ్డి
డా॥ సి. నారాయణ రెడ్డి
రాచమల్లు రామచంద్రా రెడ్డి
తిక్కవరపు పట్టాభిరామి రెడ్డి
కె.వి. రమణా రెడ్డి
మరువూరు కోదండరామి రెడ్డి
బండి గోపాల్ రెడ్డి
డా॥ ఎం.యస్ రెడ్డి ( మల్లెమాల )
యెద్దుల బాలశౌరి రెడ్డి
డా॥ పాకాల యశోధ రెడ్డి
జి. సుందర్ రెడ్డి
చెరబండరాజు ( బద్ధం భాస్కర్ రెడ్డి)
కేతువిశ్వనాధ రెడ్డి
వాసిరెడ్డి సీతాదేవి
టి. వాసుదేవ రెడ్డి
ఎం. భూపాల్ రెడ్డి (బాలసాహిత్యం)

## చిత్రకారులు (కళ)

కృష్ణా రెడ్డి
పాకాల్ తిరుమల్ రెడ్డి

# రెడ్డి రాజుల కులదైవం – "శ్రీ మూలాంకురేశ్వరీ దేవి"

కొండవీటి రెడ్డిరాజుల కులదైవం మూలాంకురేశ్వరీదేవి. జననానుడిలో మూల గూరమ్మ లేదా గురమ్మ అనేవారు. ఈ అమ్మవారు గుంటూరు జిల్లా నర్సరావుపేట తాలూకా ఫిరంగిపురం మండలం అమీనాబాద్ దగ్గర కొండ మీద కొలువై ఉన్నది. కొండవీడుకు ఫిరంగిపురం ఐదు కిలోమీటర్ల దూరంలో ఉంది.

రుక్మిణి .. శ్రీకృష్ణుడికి మనసివ్వడం, ఆయన విషయంలో తండ్రినీ ... సోదరుడిని ఎదిరించడం చేస్తుంది. రుక్మిణి ఇష్టానికి వ్యతిరేకంగా వాళ్లు ఆమెని శిశుపాలుడికి ఇచ్చి వివాహం చేయడానికి ప్రయత్నిస్తారు. ఈ విషయం తెలుసుకున్న కృష్ణుడు ఆలయానికి వచ్చిన ఆమెని అపహరించుకు వెళ్లి వివాహమాడతాడు.


ద్వాపరయుగంలో జరిగిన ఈ సంఘటన ఇప్పటికీ కూడా ఆసక్తికరంగా ... ఆనందకరంగా అనిపిస్తూ వుంటుంది. గుంటూరు జిల్లా 'అమీనాబాద్'లో గల 'మూలాంకురేశ్వరీదేవి' ఆలయమే ఈ సంఘటనకు వేదికగా నిలిచిందని ఇక్కడి స్థల పురాణం చెబుతోంది. రుక్మిణీదేవి పూర్వీకుల నుంచి ఈ అమ్మవారిని ఇలవేల్పుగా ఆరాధించేవాళ్ళు.

మూలాంకురేశ్వరీదేవి అనుగ్రహంతోనే రుక్మిణీదేవి వివాహం కృష్ణుడితో జరిగిందని చెబుతారు. తమని తరుముతూ వచ్చిన రుక్మిణీదేవి సోదరుడికి కృష్ణుడు తగిన బుద్ధి చెప్పిన ప్రదేశం కూడా ఇక్కడికి దగ్గరలో వుందని చూపుతుంటారు. సాధారణంగా దక్షిణ భారతంలో శ్రీరాముడితో ముడిపడిన క్షేత్రాలు కనిపిస్తాయిగానీ, శ్రీకృష్ణుడి సంబంధిత ఘట్టాలకు వేదికగా నిలిచే క్షేత్రాలు పెద్దగా కనిపించవు.

అలాంటిది ఇది ద్వాపరయుగం నాటి క్షేత్రంగా చెప్పబడుతూ వుండటం, చిత్రమైన అనుభూతిని కలిగిస్తుంది. రుక్మిణీదేవి అనునిత్యం అర్చించిన అమ్మవారు ... శ్రీకృష్ణుడు రథంపై వచ్చి ఆగిన ప్రదేశం ఈనాటికీ ఇక్కడ ప్రత్యక్షంగా దర్శనమిస్తూ వుంటాయి. ఆనాటి ఆనవాళ్లను అపురూపంగా కళ్ల ముందుంచే ఈ క్షేత్రం, మహిమాన్వితమైనదిగా మనసు దోచుకుంటోంది.





ఈ ఆలయ నిర్మాత 13వ శతాబ్దం మధ్య కాలంలో కొండవీటిని పాలించిన అనవేమారెడ్డి. ఆయన యుద్ధంలో తనకు చేకూరిన విజయానికి చిహ్నంగా అమీనాబాదులో ఈ కొండమీద ఈ ఆలయం నిర్మించాడు. ఆది పరాశక్తే ఈ మూలాంకురేశ్వరీదేవి. ఈవిడ రెడ్డి రాజుల కులదైవం. ఇక్కడ వున్న కొండ మీద ఏటవాలుగా ఒక ఫలకం మీద వున్న శాసనం జారుడు బండ శిలాశాసనాల ద్వారా ఈ విషయం వెల్లడి అవుతుంది. అంతే కాదు. ఆలయం కట్టించినప్పుడు అనవేమారెడ్డి నిత్య ధూప దీప నైవేద్యాల కోసం 5 గ్రామాల పంట భూమిని దానంగా ఇచ్చారు.

ఈ ఆలయంలో ముందు ఆంజనేయస్వామి, నవగ్రహ మండపం, దానికి ముందు యజ్ఞ మండపం వున్నాయి. పూర్వపు రాజులు ఇక్కడ అనేక యాగాలు చేశారు. ఇప్పటికీ ఈ మండపంలో యజ్ఞాలు జరుగుతూ వుంటాయి.


అమ్మవారు విశాలమైన నేత్రాలతో, పచ్చని ముఖంతో చూపరులను మంత్ర ముగ్ధులను చేస్తారు. దేవి ముందు శ్రీచక్రం వున్నది. 1415 సంవత్సరంలో కొండవీటి రాజుల్లో చివరి వాడైన రాచవేముని కాలంలో నిర్మించబడిన సంతాన సాగరం (ఇప్పటి మల్కా చెరువు) కొండకు సమీపంలోనే వున్నది. ఇక్కడ ఇంకా అనేక శిలాశాసనాలు దొరికాయటగానీ పరిష్కరింపబడలేదు. అనినుల్ ముల్క్ అనే గవర్నర్ తన పేరు మీద ఈ గ్రామం పేరుని అమీనాబాద్‌గా మార్చాడట.

కాలక్రమంలో ఆలయ పంట భూములన్నీ హరించుకుపోగా, అమ్మవారికి నిత్య ధూప దీప నైవేద్యాలే కష్టమయినాయి. అటువంటి సమయంలో శ్రీ శంకరమంచి రాఘవయ్య కుమారుడు శ్రీ శంకరమంచి రాధాకృష్ణ మూర్తి ఆలయ అర్చక బాధ్యతలను స్వీకరించారు.

కొండకింద వున్న పోలేరమ్మ ఆలయం, మధ్యలో వున్న సుబ్రహ్మణ్యేశ్వరుడు, అయ్యప్ప స్వామివార్ల ఆలయాలు తర్వాత నిర్మింపబడ్డవి. శివాలయం పురాతనమైనదే. ఆలయ ప్రాంగణంలో వున్న వేప రావి చెట్లని దర్శించిన వారికి సంతాన భాగ్యం కలుగుతుందని భక్తుల నమ్మకం. రోజూ భక్త జన సందోహం అంతగా లేక పోయినప్పటికీ, ప్రతి శుక్రవారం ఇక్కడ జరిగే ప్రత్యేక పూజలకి భక్తులు అధిక సంఖ్యలో వస్తారు.

2001లో జరిగిన ఒక సంఘటనతో ఇక్కడి భక్తులలో అమ్మవారిమీద నమ్మకం మరింత పెరిగింది. ఆ సంవత్సరం జరిగిన దసరా ఉత్సవాలలో 14 ఏళ్ళ అమ్మాయి పొరపాటున యజ్ఞమండపం నుంచి జారి 80 అడుగుల కింద వున్న బండలమీద పడింది.

అంత ఎత్తుమీదనుంచి పడినా ఆ అమ్మాయికి చిన్న గాయం కూడా కాలేదు. అమ్మవారి దయవల్లనే ఆ అమ్మాయికి ఏ గాయం కాలేదని భక్తుల నమ్మకం. ఈ గ్రామంలో అధిక జనాభా ముస్లింలదే. అయినా వారంతా అమ్మవారిపై విశ్వాసంతో, మత సామరస్యంతో కలిసి మెలిసి వుంటారు. ❈



# "సోషల్ మీడియా మార్కెటింగ్" నేర్చుకుందాం

రెడ్డి బంధువులకు నమస్కారం...చదువులతో పోరాడి, ప్రవేశపరిక్షలు గట్టెక్కి, ర్యాంకులు సాధించినా... నిరుద్యోగిగా ప్రతీ వాంటెడ్ కాలమ్‌ను తేరిపారచూసి, ఎంతో విసిగిపోయి ఉన్న మన యువతకు స్వయం ఉపాధి రంగంలో అవకాశాలు ఆహ్వానిస్తూనే ఉంటాయి. కావలసిందల్లా... ఉన్న అవకాశాలను మనదైన కోణంలో కొత్తగా చూడటం...మనం ఎంచుకున్న మార్గంలో ఫలితం వచ్చేదాకా కొనసాగేంత ఓపిక అవసరం... ప్రస్తుతం ఈ వ్యాసాల ద్వారా సోషల్‌మీడియా మార్కెటింగ్ పూర్తిగైడ్ మొట్టమొదటగా తెలుగులో, చాలా సులువైన పద్ధతిలో వివరించబోతున్నాను.

ప్రస్తుతం సోషల్ మీడియా మార్కెటింగ్ న్యూ ట్రెండ్‌గా సాగుతున్న వేళ, యువతకు ఒక ఉపాధిగా కూడా మార్చుకునేందుకు మనకు ఉన్న స్కిల్స్, సోషల్ మీడియా మీద ఉన్న పట్టుకు, కొంత మెరుగు పెడితే, దేశ విదేశాలలో లక్షల జీతం ఆర్జించి పెడుతున్న ఉపాధి అవుతుంది. స్వయంగా మనకు మనం ఒక డిజిటల్ మార్కెటింగ్ పేజీ సహాయంతో సంపాదించుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

ఇప్పటి వరకు ఉబుసుపోక ఫేస్‌బుక్ పోస్టింగ్‌లు పెట్టాం, వాట్సాప్ ఛాటింగులు గ్రూపులు, ఇన్‌స్టా గ్రామ్‌లో ఫాన్ పేజీలను పిచ్చిగా ఫాలో అవుతూవచ్చాం...ఇదంతా సరదా...కానీ, దీనిని ఒక ఉపాధిగా కూడా మార్చుకొని బ్రతికేయొచ్చు. కావలసిందల్లా మనకు ఉన్న పట్టుకు మరికొన్ని అదనపు స్కిల్స్ జోడించుకోవాలి. దానికోసం ఇప్పుడిప్పుడే డిజిటల్ మార్కెటింగ్ కోర్సుగా పరిచయం చేస్తూ... పుట్టుకొస్తున్న కోర్సు... పూర్తయ్యాక ఏం నేర్చుకొన్నామో తెలియని టెర్మినాలజీతో ఊదర కొట్టేస్తున్నాయి.

డిజిటల్ మార్కెటింగ్ అనగానే అదేదో... బ్రహ్మపదార్థంలా చూస్తున్నాం గానీ, అర్థం చేసుకొని అడుగులేసే ప్రయత్నంలో చాలా రోజులు గడిచిపోయాయి. ఈ డిజిటల్ మార్కెటింగ్ రీసెర్చ్ తరువాత కొంత సమయం తీసుకోనైనా సరే, అర్థమయ్యే మెథడ్స్‌తో వ్యాసాల రూపంలోకి మీ ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేశాను. డిజిటల్ మార్కెటింగ్‌లో కోడింగ్, స్క్రిప్ట్ రైటింగ్ జంఝూటం లేకుండా, ఉన్న వెబ్‌సైట్‌లో కీవర్డ్స్ ఆధారంగా కంటెంట్‌ని ఎలా రాయాలనే విషయాన్ని కూడా వివరించాను.

సోషల్‌మీడియా మార్కెటింగ్‌కి అవసరమైన ప్రతీ అంశాన్ని అందిపుచ్చుకొని కూలంకషంగా వివరణలతో సహా వ్రాయడం జరిగింది. కొన్ని రకాల కోడింగ్ అవసరం అయిన చోట డైరెక్ట్ కోడింగ్ కూడా ఇవ్వడం జరిగింది. ప్రతీ చాప్టర్ కింద డివైడ్ చేసుకున్న ఎన్నో అంశాలు ఉదాహరణలతో సహా వివరించాను.

ఇక్కడ భాష ప్రాధాన్యం కన్నా అర్థం కావడమే ముఖ్యంగా కొన్ని టెక్నికల్ వర్డ్స్‌ని (సాంకేతిక పదాలను) డైరెక్ట్‌గా వాడడం జరిగింది. ఇప్పటి వరకు ఈ టాపిక్‌పై తెలుగులో ఎటువంటి కంప్లీట్ గైడ్‌బుక్ రాలేదు. ఇప్పుడిప్పుడే భారతదేశంలో అడుగుపెడుతున్న ఈ కోర్సు నేర్చుకొని ఉపాధి పొందే అవకాశం 100 శాతం ఉంది.

ప్రతీ ఛాప్టర్‌లో అవసరమైన స్క్రీన్‌షాట్స్‌ను కూడా

**రచన: నల్లా సాయి రెడ్డి**
**WhatsApp : 9160205677**

ఉపయోగించడం జరిగింది. ఇప్పటికే బ్లాగింగ్ గురించి కొందరికి పరిచయం ఉన్నా కూడా పూర్తిస్థాయి సెట్టింగ్స్ చేయడం తెలియనప్పుడు డీఫాల్ట్ సెట్టింగ్స్‌కే వదిలేస్తున్నాము. దీని వలన మనం ఎంత ముఖ్యమైన కంటెంట్ రాసుకున్నా, ఎంత సమయం వెచ్చించినా, తగిన విధంగా రీడర్స్‌కి రీచ్ కావడం లేదు. అందుకే ఒక బ్లాగ్‌ను ఎలా లాగ్ ఇన్ కావాలి దగ్గర నుండి మొదలు పెట్టి బ్యాకప్, రీ స్టోర్ చేయడం గురించి కూడా వివరించాను.

వర్డ్‌ప్రెస్‌లోనూ ఫ్రీ బ్లాగ్ సర్వీస్ అందుబాటులో ఉంది. ఈ బ్లాగ్ టెక్నాలజీ సహాయంతో మనం బిల్డ్ చేసుకున్న బ్లాగ్ చూడడానికి ప్రొఫెషనల్ వెబ్‌సైట్‌ని తలదన్నే విధంగా ఉంటుంది. రాబోవు భాగాలలో వివరించిన ప్రతి టాపిక్‌లో టూల్స్ మరియు డిజిటల్ మార్కెటింగ్ సర్వీసులు అన్నీ పూర్తి ఉచితంగా లభించేవే. ఎందుకంటే ప్రాక్టీస్ కోసం, ప్రాధమికంగా మనం డిజిటల్ మార్కెటింగ్ స్టార్టప్‌గా మొదలుపెట్టడానికి ఎటువంటి ఖర్చు లేకుండా జీరో ఇన్వెస్ట్‌మెంట్‌తో ఎంతో చేసే అవకాశం అందుబాటులో ఉన్నప్పుడు ఖర్చు విషయం అవసరం ఉండకూడదని, ఎంతగానో రీసెర్చ్ చేసిన అనంతరం ఈ కంటెంట్ డెవలప్ చేయడం జరిగింది. ఈ ట్రైనింగ్ టూల్స్‌లో తీసుకున్న ఏ వెబ్‌సైట్ లేదా టూల్స్‌ను నేను రెకమెండ్ చేయడంలేదు. ప్రతీ టూల్‌కి ఆల్టర్‌నేటివ్ ప్రీమియం, ఫ్రీ సర్వీస్ టూల్స్ అందుబాటులో ఉన్నాయి. కొంత ఆన్‌లైన్ రీసెర్చ్ చేసే మిగిలిన టూల్స్ దొరుకుతాయి. ప్రస్తుతం నేను వాడుతున్న టూల్స్ మాత్రమే ఇక్కడ తెలియజేసాను.

నేను ఈ టాపిక్ రీసెర్చ్ స్టార్ట్ చేసిన దగ్గర నుండి వాడిన టూల్స్ ఇవి ఉపయోగించుకోవడానికి చాలా బాగున్నాయి. ప్రతీ అక్షరం నేను ఎంతగానో రీసెర్చ్ చేసి, వ్రాసుకున్న నోడ్స్ ఆధారితంగా డిజిటల్ మార్కెటింగ్ గురించిన ఎంతో సమాచారాన్ని సేకరించుకోవడానికి అధిక సమయం తీసుకుంది.

సోషల్‌మీడియా మార్కెటింగ్ స్కిల్స్‌లో చాలా మార్పులు వస్తుంటాయి. స్టాటజీలు మారుతుంటాయి. దానికి తగినటువంటి మార్పులు కొంత మార్పులు ఉండొచ్చు కానీ, మెయిన్ కాన్సెప్ట్‌లో మాత్రం మూలం నుంచి మార్పులు ఉండవు. నేను గమనించినంత వరకు 6 నెలల్లోనే ఫేస్‌బుక్ బిజినెస్ పేజీ సెట్టింగ్ మార్పులున్నా సరే, మూలంగా ఉన్నా సబ్జెక్ట్ మార్పులేదు.

సోషల్‌మీడియా మార్కెటింగ్‌లో కంటెంట్ ఈజ్ కింగ్... మరి కంటెంట్ వ్రాయడంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. ప్రతీ చాప్టర్‌లో, నేను తీసుకున్న ఉదాహర ణలు, సూచనలు మున్ముందు రోజుల్లో కంటెంట్ రైటర్‌గా కెరిర్ స్టార్ట్ చేయాలనుకునే ప్రతీ ఒక్కరికి పనికొస్తాయి. డిజిటల్ మార్కెటింగ్‌లో ఫోటో డిజైనింగ్ కోసం ఫోటోషాప్ వాడుతుండగా... దానికి ప్రత్యేకంగా డీటీపీ నుంచి కొంత నేర్చుకోవలసి వస్తుంది. (డీటీపీ బుక్ కూడా నా రైటింగ్స్‌లో అందుబాటులో ఉంది.)

తెలుగు కంటెంట్ వ్రాయడానికి ఎక్కువ మంది ఆసక్తి చూపకపోవడానికి ముఖ్య కారణం మనకు యూనికోడ్ ఫార్మేట్ గురించి తెలియకపోవడమే. అసలు ఫాంట్‌లో యూనికోడ్ గురించి, ఏ విధంగా పని చేస్తుంది అనే విషయాలని వివరిస్తూ, ఈ ఫాంట్ సహాయంతో కంటెంట్ మన బ్లాగ్‌లో లేదా వెబ్‌సైట్‌లో ఏ విధంగా పబ్లిష్ చేయాలనే విషయాలన్నీ వివరించడం జరిగింది.

**మరి మీరు... భవిష్యత్తులో మంచి సోషల్ మీడియా మార్కెటర్‌గా, నిలదొక్కుకొని మీ కెరీర్‌ని ప్రారంభించాలనుకుంటున్నారా...? మీ ప్రోడక్ట్ గురించి మీరే డిజిటల్ మార్కెటింగ్ చేసుకోవాలని అనుకుంటున్నారా..?**

# అధికారపీఠాలు కదిలేలా మారుమ్రోగిన “ రెడ్ల సమర భేరి ”

రెడ్డి జాగృతి, రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ శివార్లలోని గౌరెల్లి – తారామతిపేటలోని రాజాబహద్దూర్ వెంకట్రామారెడ్డి ప్రాంగణంలో 27 మే 2018 సాయంత్రం 4 గంటలకు “ రెడ్ల సమర భేరి ” మొదలయింది. స్వచ్ఛందంగా ఈ కార్యక్రమానికి నలుమూలల నుండి రెడ్డి బంధువులు భారీ సంఖ్యలో హైదరాబాద్ బాటపట్టారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన రెడ్డి యువత ముందుగా ర్యాలీగా రెడ్ల సమర భేరికి కదిలారు. పెద్దమొత్తంలో జనాభా రోడ్ల మీదకి చేరుకున్నా సరే, ఇతర వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది కలిగించకుండా గ్రౌండ్‌కి చేరుకునే ప్రయత్నం చేశారు. అగ్రవర్ణం పేరుతో ముద్ర వేసి, ఏ ప్రభుత్వ పథకానికి నోచుకోక, ఏ రాయితీలు అందకపోగా, కాకిని కొట్టి గద్దకు వేస్తున్న చందంలో వ్యవహరిస్తున్న రీతికి విసిగి వేసారి ఉన్నా, శాంతియుతంగా హక్కుల పోరాటానికి, నిరసన తెలియజేస్తు వచ్చిన రెడ్డి బంధువులు, సాయంత్రం 4లోగా సభాస్థలికి చేరుకున్నారు. వాతావరణం కూడా మనకు సహకరించిందా అన్నట్లు మేఘావృతం అయి భానుని కిరణాలను దాచేసింది ఎలాంటి కష్టం కలగకుండా.



ఈ కార్యక్రమంలో హోంమంత్రి నాయిని నరసింహా రెడ్డి, రేవంత్ రెడ్డి, గద్వాల ఎమెల్యే డికే అరుణ, కార్తీక్ రెడ్డి, మాజీ ఎంపి జయప్రద, మల్‌రెడ్డి రంగారెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట రెడ్డితో పాటు వివిధ రెడ్డి సామాజిక వర్గం కార్యకర్తలు, పార్టీలకు అతీతంగా రెడ్డి నేతలు, గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు రెడ్ల సంక్షేమం కోసం కృషి చేస్తున్న రెడ్డి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. దాదాపుగా 5 లక్షల పైచిలుకు రెడ్డి బంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొని, అందరి దృష్టిని రెడ్ల సమర భేరి వైపు మరల్చేలా చేశారంటే ఆశ్చర్యం లేదు.

రెడ్ల సమర భేరి వేదిక నుండి...చట్టబద్ధతతో కూడిన ప్రత్యేక నిధులతో పేద రెడ్లకు చేయూతను ఇచ్చే విధంగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు, విద్యా ఉద్యోగాలలో ప్రత్యేక రిజర్వేషన్లు, రెడ్డి విద్యార్థులకు ప్రత్యేక గురుకులాలు, పూర్తిస్థాయి ఫీజు రీయంబర్స్‌మెంట్ వర్తింపు, విద్యార్థులకు విదేశాలలో ఉన్నత విద్య కోసం విదేశీ విద్యా నిధి ఏర్పాటు, కటాఫ్ మార్కులు, వయోపరిమితి సడలింపు వర్తింపజేయడం, 60 ఏళ్లు నిండిన రైతులకు అన్నదాత పేరుతో 5 వేల రూపాయల పింఛను మంజూరు, స్వయం

ఉపాధి రంగాలలో యువతకు ప్రభుత్వం నుండి చేయూత. పొలం బాటలో మరణించిన రైతన్న కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

రెడ్ల సమర భేరి ప్రతి రెడ్డి బంధువుకు మేలు కలిగే విధంగా, విద్యార్థులకు, రైతులకు , యువత, మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం ముందు ఉంచింది. ప్రభుత్వ ప్రతినిధిగా సభకు ఆహ్వానించిన నాయిని నరసింహా రెడ్డి, మన డిమాండ్‌లపై ప్రభుత్వం నుండి త్వరలోనే ఒక సానుకూల నిర్ణయం వస్తుందని, ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకప్పటి ఆర్థిక స్థితిగతులు ఇప్పటికి ఆపాదించి, అగ్రవర్ణం పేరుతో 80 శాతం పేదరికం ఉన్న రెడ్లను అన్ని సంక్షేమ పథకాలకు దూరం చేయడం సరియైనది కాదని, రాజ్యాంగంలో సవరణలు కొత్త కాదని, ప్రజల క్షేమం దృష్టిలో ఉంచుకొని, తగిన విధంగా సవరణలు చేసి, పేద రెడ్లకు సరియైన న్యాయం జరిగే విధంగా చూడాలని వక్తలు ఉద్ఘాటించారు.



అగ్రకులాలలో పేదలు ఉన్నారనీ, రెడ్డి సామాజిక వర్గంలోనూ...పిల్లలను స్కూళ్లకు పంపలేని కుటుంబాలు ఉన్నాయనీ, కళ్యాణలక్ష్మి పథకం వర్తించే విధంగా, అదే విధంగా జిల్లాలవారీగా గురుకులాల ఏర్పాటుకు చర్యలు తీసుకునే విధంగా చూస్తామని, సాధించే వరకు మీ వెంట నేనున్నానని నాయిని నరసింహా రెడ్డి హామీ ఇచ్చారు.

రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర జనాభాలో 15 శాతం ఉన్న రెడ్లకు 1.70 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో 100 కోట్లు కేటాయించలేక పోయారా అని, రెడ్డి అంటే పౌరుషం, సహనంతో కూడిన సహాసం, ఆపదలో ఉన్న వాడిని ఆదుకునే తత్వం, రెడ్డి కులం కాదని ఒక గుణమని, ఐదు లక్షలపైగా రెడ్డి బంధువులు ఒక చోట చేరి, రెడ్డి సమరభేరి నిర్వహిస్తుంటే, కనీసం చిన్న టీవి స్క్రోలింగ్ కూడా వేయలేక పోయారా...అని మీడియాను విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి బలిదానాలు ఎక్కడకి పోయాయని, తెలంగాణ రాష్ట్ర సాధనలో రెడ్లను తక్కువ చేసి చూపే ప్రయత్నం చేశారన్నారు.

20% రెడ్లు మాత్రమే...మీరు అనుకునే స్థాయిలో ఉన్నారని, మిగిలిన 80 శాతం మంది రెడ్లు



పేదరికంలోనే ఉన్నారని, అగ్రవర్ణం పేరుతో ఈ 80 శాతం మంది బ్రతుకును కూడా రోడ్డు మీదకి ఈడుస్తున్నారని ఆరోపించారు. అగ్రవం ర్ణం పేరుతో పేదలకు కూడా సంక్షేమం అందకుండా

చేస్తున్నారని, రిజర్వేషన్లు కులం పేరుతో కాకుండా, ఆర్థిక పరిస్థితి దృష్టా కల్పించే విధంగా చర్చలు జరగవలసిన అవసరం ఎంతైనా ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు.

రెడ్ల సమరభేరి జరిగిన తరువాత ప్రభుత్వం దృష్టి కోణంలో మార్పు సుస్పష్టంగా తెలిసింది. సభ జరిగినది. జూన్‌లో హుజూరాబాద్‌లో రైతుబంధు పథకం ప్రారంభించిన సందర్భంగా అగ్రవర్ణ పేదలకు కూడా సాయం అందే విధంగా ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధం అవుతుందని సి.ఎం కేసిఆర్ ప్రకటించారు. ఇదే క్రమంలో కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణ పేదలకు 10శాతం రిజర్వేషన్లు ప్రకటించడం జరిగింది. ఆ తరువాత రాష్ట్ర బడ్జెట్‌లో కూడా రెడ్డి హాస్టల్ డెవలప్‌మెంట్ కోసం, రెడ్డి కమ్యునిటీ హాల్ కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించారు.

## రాజ్యాంగంతో పాటూ మానవత్వం అపహాస్యమైన వేళ

70 సంవత్సరాలుగా మా ప్రతీ హక్కును కోల్పోయి బ్రతుకుతున్న అగ్రవర్ణం ముద్రపడిన మేము...మన రాజ్యాంగాన్ని గౌరవిస్తూనే, హక్కుల కోసం పోరాడుతున్నాము. రాజ్యాంగ స్ఫూర్తి సమానత్వమే, ఏ వర్గానికైనా అవకాశాలలో ప్రాతినిధ్యం తగ్గిందని భావిస్తే, పార్లమెంట్ రిజర్వేషన్లు కల్పించవచ్చు అని రాజ్యాంగం 15, 16 అధికరణలు స్పష్టం చేస్తుంది. ఆర్టికల్ 15 ప్రకారం మతం, జాతి, కులం, లింగ, స్త్రీ – పురుష బేధాలను చూపి వివక్ష చూపరాదు. ఈ ఆర్టికల్ ప్రకారం సామాజికంగా , విద్యాపరంగా వెనకబాటు వర్గాలకు ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యాలు కల్పించి సామాజిక సమానత్వం కల్పించాలి. ఆర్టికల్ 16 ప్రకారం ఉద్యోగ అవకాశాలలో సమానత్వం పాటించాలి. మతం, జాతి, కులం, వర్గం, లైంగిక, ప్రాంతీయ, వికాస ప్రాతిపదికన ఉపాధి కల్పనలలో వివక్ష చూపరాదు. ఏ వర్గానికైనా సరియైన ఉద్యోగ ఉపాధి అవకాశాలలో ప్రాతినిధ్యం లేదని ప్రభుత్వం భావించినప్పుడు నియామకాలలో ప్రత్యేక రాయితీలు కల్పించవచ్చు. వరంగల్ జిల్లా పెంచకలిపేట గ్రామంలో మామిడి వీరారెడ్డి, 11జూన్ 2018న స్వర్గస్తులయ్యారు. న్యాయం చెప్పే పెద్దగా గౌరవించారు. పంటపొలాలను పంచారు. పేదలకు దానధర్మాలు చేశారు. ఎందరికో సాయం అందించారు. కానీ, చివరకి అనాధగా మిగిలిపోయారు.



జీవించి ఉన్నప్పుడు గౌరవించారు, సాయం అందుకున్న వారే...మరణించిన విగతజీవికి అగ్రవర్ణం అంటగట్టి, శవాన్ని తమ ప్రాంతం నుండి పోనివ్వమని కక్ష్య కట్టి, ఖననానికి కూడా అడ్డుపడి రాద్ధాంతం చేశారు. ఈ వార్త ఏ ఛానెల్, న్యూస్‌పేపర్‌లోనూ రాలేదు. విషయం తెలుసుకొని, రెడ్డి జాగృతి కల్పించుకొని శాంతపరచి, గ్రామస్తుల సహకారంతో దహన కార్యక్రమాలు నిర్వహించారు.

# పేద రెడ్ల హక్కుల సాధన కోసం పోరాటంలో ఎందాకైనా సిద్ధం

అది 2016, డిసెంబరు 27 పేద రెడ్లు, ఆర్థికంగా అణగారిన వర్గాల వారి బతుకు కోసం,వారికి రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం ప్రభుత్వాల కళ్ళు తెరిపించుట కోసం 2వ సారి అసెంబ్లీ ముట్టడించిన రోజు. అప్పటికి 10 రోజుల ముందే అసెంబ్లీ ముట్టడిస్తామని బహిరంగంగా గోడ పత్రికలరూపంలో ప్రభుత్వానికి తెలియచేసాం.

ఆ రోజు ఉదయం 10 గంటలకు ఇందిరా పార్కు (హైదరాబాద్) నుండి ర్యాలీగా వెళ్లి అసెంబ్లీ ముట్టడించాలని తీర్మానించి ముందుగానే ర్యాలీగా వస్తున్న మన రెడ్డి బిడ్డలకు చెప్పాము. నా కళ్లల్లో ఇప్పటికి ఆ రోజు దృశ్యాలు తిరగాడుతాయి. డిసెంబర్ 27 రానే వచ్చింది మేము ఉదయం 9 గంటలకు ఇందిరా పార్కు కు చేరుకున్నాం, అప్పటికి మా కార్యకర్తలు ఎవ్వరు రాలేదు పోలీసులు అప్పటికే అక్కడికి చేరుకున్నారు ,అరగంట తర్వాత రెడ్డి యువకులు ఒక్కొక్కరుగా చేరుకుంటున్నారు మరికొద్ది నిమిషాల్లో రెడ్డి జాగృతి జెండాలు, బ్యానర్ మాకు చేరాయి.



ఉదయం 10 దాటింది కానీ మా కార్యకర్తలు 20 మందికి మించలేదు. అప్పటికి పోలీసులు అంచనా వేయసాగారు వారు అనుకున్నంత రారు అని, కానీ సమయం 11 గంటలు దాటింది మాకు కూడా కొంచెం అనుమానం పెరిగింది మేము అనుకున్నంత వస్తారో రారో అని కానీ ఆ తర్వాతగా 15 నిమిషాల్లోనే వందలాది యువకులు,పెద్దలు ఒక్క ఉదుటున సమయం మించిపోతుందనే ఆతృతతో వందలాదిగా వచ్చి పడి పేద రెడ్ల హక్కుల కోసం నినాదాలతో ఆ ధర్నాచౌక్ ప్రాంతం మొత్తం దద్దరిల్లింది.

ఇంకేముంది పోలీసుల అంచనాలు తలకిందులు అయ్యి మీరు పర్మిషన్ తీసుకోలేదు ఖాళీ చేయాలంటూ ఉన్నతాధికారులు హుకుం చేశారు కానీ, మా నినాదాల




ముందర, మా సంఖ్య ముందర వారు చిన్న బోయి వందలాది పోలీసులను నిమిషాల్లో రప్పించారు.

కానీ వారిని చూసిన తర్వాత మా నినాదాల ఘీంకారాలు ఆకాశానికి తగిలేట్టుగా మిన్నంటాయి, ఇక ర్యాలీతో సెంబ్లీకి బయలుదేరపోగా రెండు వైపులా ముళ్ల కంచెలను అడ్డుపెట్టి మమ్మల్ని అడ్డుకుని మీరు ఇక్కడి నుండి బయలుతెరేది లేదు కావాలంటే ఇక్కడే మీ నిరసన తెలియచేసుకొండని కొద్దిగా తగ్గారు, మేము ధర్నా చౌక్ రెండు వైపులా నినాదాలతో తిరుగాడుతూ, మా అంతిమ లక్ష్యం అసెంబ్లీ ముట్టడి...కాబట్టి ,ఎంతో మంది తెలంగాణ సాయుధ పోరాట వీరుల చరిత్రను

చదివిన మాకు తప్పించుకు పోవటాన్ని సవాలుగా తీసుకొని కొంత మంది కార్యకర్తలతో ఆ ముళ్ళకంచెల నుంచి ఒక బృందం రెప్పపాటులో తప్పించుకొని, అసెంబ్లీ వైపు బయలు దేరి అక్కడ కార్యకర్తలను ఒక చోటికి రప్పించాము.

మరొక గుంపు ధర్నా చౌక్ లో నినాదాలతో కూడిన ర్యాలీ తీస్తూ ఆ ప్రాంతాన్ని మారు మోగిస్తున్నారు, కానీ పోలీసులు అందరూ ఇక్కడే ఉన్నారనే భ్రమలో అసెంబ్లీ పై పెద్దగా దృష్టి పెట్టలేదు కానీ పోలీసుల కళ్లిగప్పి వెళ్లిన మొదటి బ్యాచ్ రవీంద్ర భారతి వైపు క్షణాల్లో పోలీసులు తేరుకునే లోపుగానే మేము అసెంబ్లీ ఎడమ గేటును ముట్టడించాము. ఆలోపుగానే పోలీసులు మమ్మల్ని అందరిని ఎంతో కష్టంతో అరెస్ట్ చేసి నాంపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలిసిన కొద్ది మంది మంత్రులు అసెంబ్లీ లో ఈ విషయం పై చర్చించు కున్నారు, ఇక అసెంబ్లీ ముట్టడి జరిగిందని తెలుసుకున్న ధర్నాచౌక్‌లోని పోలీసులు మిగతా అక్కడ ఉన్న వందలాది రెడ్డి జాగృతి కార్యకర్తలను, అసెంబ్లీ ముట్టడికి వచ్చిన రెండవ బ్యాచుని అరెస్ట్ చేసి గాంధీ నగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

కానీ పోలీస్ స్టేషన్ లో కూడా పేద రెడ్లకు న్యాయం చేయాలనే నినాదాలను కొనసాగించాము ఆఖరికి మేము రెండు స్టేషన్లలోని వారందరూ సాయంత్రం విడుదల అయ్యాము. ఈ విధంగా మా పేదవారి హక్కులకోసం మేము అనుకున్న అసెంబ్లీ ముట్టడిని ముల్ల కంచెలను దాటి ఎన్ని ఇబ్బందులు ఎదురైన ముట్టడించి ప్రభుత్వానికి మా డిమాండ్లను తెలియచేసాము.




## రెడ్డి జాగృతి - కులస్థుల ప్రతిజ్ఞ



**రెడ్డి కుటుంబ సోదరులమైన మేము పరస్పరం గౌరవంతో, ఆప్యాయత మరియు అభిమానంతో పలకరించుకుంటామనీ, ఒకరిపట్ల ఒకరం పరస్పర ఈర్ష్యా ద్వేశాలను విడచిపెట్టి, ప్రేమ పూర్వకంగా, స్నేహభావము, సోదర భావంతో మెలుగుతామనీ, ఒకరికొకరు ఆపదలో అండగా నిలుస్తామనీ, అలాగే కష్ట సుఖాలలో మనస్ఫూర్తిగా తోడుంటామనీ, ఒకరికొకరు వ్యక్తిగత అభివృద్ధి కొరకు పరస్పర సహాయ సహకారాలు అందించుకుంటూ చేయి చేయి కలిపి ఐకమత్యంగా ఉంటామనీ, రెడ్డి సమాజం మొత్తం గర్వించే విధంగా అన్ని కులాలతో, మతాలతో సహకరించి, సమాజ శ్రేయస్సు కోసం పాటుపడతామని, మనస్సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నాము.**

# మనలో మనం – మన రెడ్లలో ఐక్యత ఏది...?

తరతరాలుగా రెడ్లు పాలనా వర్గాల్లో ఉన్న మాట వాస్తవం అయినప్పటికీ.... అందరూ రెడ్లు ఆ స్థాయిలో లేరు అనేది కూడా వాస్తవం. రెడ్లల్లో 5% కుటుంబాలు వ్యాపార రాజకీయ రంగాల్లో అగ్రగణ్యులుగా రాణిస్తున్నారు.

4% ఉన్నత కుటుంబాలుగా ఉన్నారు. 5% ఉన్నత మధ్యతరగతి కుటుంబాలుగా ఉన్నారు. 86% పేద మధ్య తరగతి కుటుంబాలుగా ఉన్నారు.

అయినప్పటికీ రెడ్డి అంటేనే అదొక హోదాగా, దురహంకారంగా, దుర్మార్గానికి ప్రతీకగా భావిస్తూ సామజిక దాడులు నిర్వహిస్తున్నారు. రెడ్ల చరిత్ర గురించి ఎందుకు మాట్లాడకూడదు..? అది మన హక్కు. రెడ్ల త్యాగాలు పోరాట పటిమ గురించి ఎందుకు రాయకూడదు..? అది మన ధైర్యసహాసాలు. రెడ్లమని ఎందుకు చెప్పుకోకూడదు. పేరు వెనుక రెడ్డి అని ఎందుకు పెట్టుకోకూడదు...అది మన జన్మత: సంక్రమించిన హక్కు.

రెడ్లందరూ రాజులు కాదు. రెడ్లందరూ దొరలు కాదు. రెడ్లల్లో రాజులు దొరలు ఉన్నారు. అంత మాత్రానికి అందరూ ఆర్థిక స్థితిమంతులా? అదే వాస్తవం అనుకుంటే చరిత్రలో తురకలు, యాదవులు, కుమ్మరులు, గౌడులు రాజ్యపాలన చేశారు. మరి వారు పాలక వర్గాల కింద చేర్చి, స్థితిపరులంటే ఒప్పుతుందా...? మన సమాజం...? మరి ఆ జనాభా మొత్తం స్థితిమంతులే అనుకుంటే సరిపోతుందా?

ఒక్క రెడ్ల వర్గం మీదే ఎందుకు సాంఘిక దాడులు అనివార్యం అయ్యాయి? కులం పేరుతో మాట్లాడితే కేసులు అవుతున్న వేళ, కులం సర్టిఫికేట్లు పెట్టి రిజర్వేషన్లు ఎందుకు పొందుతున్నారు...కులం పేరుతో వేరు చేయడం కులవివక్ష అయితే, అదే కులం సాకుతో మమ్ముల్ని సీట్లు ఇవ్వరు...అదే కులం పేరుతో జాబ్ క్వాలిఫై కావడం లేదు. మరి దీనిని వివక్ష పేరుతో పిలవకూడదా...?

సర్వాయిపాపన్న త్యాగధనుడు అని పాట రాసినా, కథనం రాసినా, అంగీకరించే వర్గాలు..... కొండవీటి రెడ్ల గురించి రాస్తే ఎందుకు అంగీకరించడం లేదు. ఆంగ్లేయుల పై స్వాతంత్ర భారతం గురించి పోరాడిన మొట్ట మొదటి వీరుడు ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి అని ఎందరికి తెలుసు...? వారి దాడులవెనుక దాగిన చారిత్రక కోణాలు ఎందరికి తెలుసు...?

కేవలం రెడ్ల పేదరికమే కాదు, రెడ్ల త్యాగాలు ధర్మాలు పాలన గురించి, భావి తరాలకు తెలియ జేయాల్సిన అవసరం ఉంది. ఎవ్వరు స్పందించినా స్పందించక పోయినా రెడ్లను అన్నీ కోణాల్లోంచి నేను వెలికితీస్తాము.

నేను రెడ్ల గురించి రాస్తున్నాము అంటే రెడ్డి గొప్పవాడు అని ఢంకా మోగించడం కాదు. వాస్తవం చెప్పాలంటే నాయకులుగా ఎదిగిన రెడ్లు ప్రజల కోసమే పనిచేస్తున్నారు. ఆ ప్రజల్లో రెడ్లను విస్మరిస్తున్నారు.

రెడ్డికి పని చేస్తే, ఇతర వర్గాల ఓటు బ్యాంకు దూరమౌతుందని భయపడుతున్నారు. ఒక రెడ్డి తాను ఎదగడం కోసం సొంత సామాజిక వర్గాన్ని, ఉద్దేశ్య పూర్వకంగా తొక్కి పెడ్తున్నాడు. మరి పేద మధ్య తరగతి రెడ్ల పరిస్థితి ఏమిటీ? చరిత్రలో గమనిస్తే రెడ్ల ఉనికి నాయకురాలు నాగమ్మ దగ్గరనుండి కనిపిస్తుంది. అంతకు పూర్వం కాపులుగా రెడ్ల ప్రస్థానం గ్రామాలను కాపు గాస్తూ కనిపిస్తుంది.

తరువాతి కాలంలో కాకతీయ సామంతులు,

స్వతంత్ర రెడ్డి రాజులు, కనిపిస్తారు. స్వతంత్ర తొలి సంగ్రామంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో రెడ్ల పాత్ర తిరుగులేనిది. ఈ పాలనా దక్షతలో రెడ్లు ప్రజల కోసం మాత్రమే పనిచేశారు అనేది వాస్తవం.

ఇవన్నీ చెప్పకూడదా? చెప్పడం లేదా స్మరించుకోవడం దుర్మార్గమా? అహంకారమా? అస్సలే రెడ్ల పరిస్థితి బాగోలేదు. మళ్ళీ రెడ్ల త్యాగాల చరిత్రను చెబితే రెడ్లకి కష్టాలు లేనట్టుగా ఇతరులకు అర్థం అవుతుంది అనడం నిజంగా హాస్యాస్పదం.

రెడ్లు ఇప్పటికీ పాలన చేస్తున్నారు. చరిత్ర చెప్పినంత మాత్రాన ఇక్కడ జరిగే నష్టం ఏం లేదు. మొత్తానికి రెడ్లు చాలా వరకు చితికి పోయారు. అయినప్పటికీ ఒక దర్పం మాత్రం మిగిలి ఉంది. దీన్ని అహంకారం అనుకోవడం పొరపాటు.

ఇప్పుడు అన్నీ వర్గాల్లో పాలకులు, బయలుదేరారు. కాబట్టి ఆ కులాలను కూడా అగ్రకులాల్లో చేర్చాలి. లేదా ఆర్థిక పరిస్థితి ఆధారంగా విభజన చేయాలి. 70 ఏళ్లుగా ఒకే రాజ్యాంగ సూత్రాలు అమలు చేయడానికి కాకుండా 10 సంవత్సరాలకు ఒకసారి రిజర్వేషన్ పొందుతున్న వర్గాల ప్రగతి, స్థితిగతులను అధ్యయనం చేసి, ఆ తరువాత వర్తింపజేయాలనే అంశాన్ని మరచి, అదే పద్ధతిని కొనసాగిస్తూ వస్తున్నా నోరు మెదపని పాలకులకు, అన్ని ప్రభుత్వ పథకాలకు రాయితీలకు నోచుకోని అగ్రవర్ణాలు గుర్తుకు వచ్చేది ఎప్పుడయ్యా అంటే... ఎన్నికలలో ఓట్లు వేయడానికి మాత్రం అగ్రకులాల ముద్ర వేయబడి, సమాజానికి అవసరం లేని పేద, మధ్య తరగతి రెడ్లు లెక్కలోకి వస్తారు.

ప్రతి రెడ్డి మరో రెడ్డి ఉన్నతికి సహకరించండి. మరో రెడ్డిని గౌరవించండి. ఈ రోజు మన వాళ్లదాకా వచ్చిన సమస్య, మన దాకా రాదంటారా...? కొంత వినడానికి కఠినంగా అనిపించినా సరే...మన రెడ్డి సామాజిక వర్గంలో ఐఖ్యత తక్కువ. సాటి రెడ్డి బాగుకోరి ఉన్నతికి సహకరించే వారు ఏమో తెలియదు కానీ, తిరోగమన దిశగా నడిపించడానికి అహర్నిషలు కృషి చేసే మహానుభావులు కరువంటారా...? మనలో మనం ఇలా లోకువ అవుతూ పోతే, వారందరికి మనం లోకువగా కనిపించక మానుతామా...? ❉

## రెడ్డి సంస్థానాలు

| | |
|---|---|
| అలంపురం సంస్థానం | – తెలంగాణ |
| అమరచింత సంస్థానం | – తెలంగాణ |
| గద్వాల సంస్థానం | – తెలంగాణ |
| వనపర్తి సంస్థానం | – తెలంగాణ |
| దోమల కొండ సంస్థానం | – తెలంగాణ |
| మునగాల సంస్థానం | – ఆంధ్ర, తెలంగాణ |
| పాపన్నపేట సంస్థానం | – తెలంగాణ |
| సిర్నాపల్లి సంస్థానం | – తెలంగాణ |
| బోరవెల్లి సంస్థానం | – తెలంగాణ |
| గోపాలపేట సంస్థానం | – తెలంగాణ |
| బుచ్చిరెడ్డిపాలెం సంస్థానం | – ఆంధ్రప్రదేశ్ |
| నొస్సం సంస్థానం | – ఆంధ్రప్రదేశ్ |
| నారాయణపురం సంస్థానం | – తెలంగాణ |
| దొంతి సంస్థానం | – తెలంగాణ |
| కొండూరు సంస్థానం | – ఆంధ్రప్రదేశ్ |
| కార్వేటి నగర సంస్థానం | – ఆంధ్రప్రదేశ్ |

# " రెడ్డి " పదం పుట్టు పూర్వోత్తరాల్లోకి...

మనకు పుట్టుకతో వచ్చిన మణికిరీటం...మన పేరుకు బిరుదులా వచ్చి చేరిన రెడ్డి అనే పదం అసలు ఎక్కడ మొదలయింది...? తోక తగిలించుకుంటున్నామని, అహంకారానికి మారుపేరు అని సమాజం చూపి, అగ్రవర్ణం ముద్రవేసి అభివృద్ధికి ఆవలదూరంలో, ప్రభుత్వానికి ఓట్ల లెక్కల్లో తప్ప మరెక్కడా అవసరం లేదని, ఏ ప్రభుత్వ పథకాన్ని వర్తించక మనకొచ్చే ప్రైవేటు బ్రతుకల సంపాదనను కూడా ఫీజుల లెక్కలేసి లాక్కొని, మీకేంటయ్యా... రెడ్లు అని ఒక విసురు పడేసే సమాజానికి...మన పేరుపక్క దర్పంగా ఉన్న రెడ్డి పదం విలువ తెలియజేద్దాం. పుట్టుకతో రెడ్డి అయినా... పేరు పక్కన ఆ పదాన్ని రాయడానికి కూడా సంకోచించే మహానుభావులు కూడా కొందరు...అది వారి విజ్ఞతకే వదిలివేయాలి.

క్రీ. శ. 6వ శతాబ్ధం నుంచి రాష్ట్రకూటులు ఉన్నారు. అంతకు ముందు రట్టగుడి అనే వర్గం కూడా ఉన్నారని చరిత్ర కథనాలు. 7వ శతాబ్ధానికి కర్ణాటకలోని గుల్బర్గా జిల్లా రాజధానిగా రాష్ట్రకూటులు ఉండగా, 7,8 శతాబ్ధం మధ్యకాలంలో కడప జిల్లా శిలాశాసనాలలో రట్టలు, రట్టోడ్లు..అనే పదాలతో జనబాహుల్యంలో ఉందని తెలుస్తుంది. క్రీ.శ. 973నాటికి తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలలో రట్టడికం ఉన్నట్లు శాసనాధారాలు ఉన్నాయి. రట్ట అనగా రాజ్యం అనీ, గుడీ అనగా వ్యవసాయం, గ్రామరక్షణ కోసం భూమిపొందిన వారు అని అర్థం ఉన్నది.

క్రీ.శ. 973నాటికి తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలలో రట్టడికం ఉన్నట్లు శాసనాధారాలు ఉండగా ఈ రట్టడికం అనగా గ్రామాలలో పన్నుల వసూళ్లు, ప్రభుత్వ చెల్లింపులు, గ్రామతగాదాలలో న్యాయపరమైన అధికారిగా వ్యవహరిస్తారు. ఇలా రట్టడికం నిర్వహించే పెద్దనే రట్టాడి అని పిలుస్తారు. అదే గ్రామీణ భాషాంతరంగా మార్పు చెందుతూ వచ్చి రడ్డి, రెడ్డి అని రూపాంతరం చెందింది. అనగా గ్రామపాలన, రక్షణ చూసుకునే వ్యక్తి రెడ్డి గా పిలుస్తూ వచ్చారు.

రెడ్డినే కొన్ని ప్రాంతాలలో నెల్లూరు పరిసరాలలో గ్రామానికి కాపుకాసే వారు కాబట్టి కాపు అని కూడా వ్యవహరిస్తారు.

ఒక చరిత్ర గమనంలో వచ్చిన సాహిత్యం, ఆయా కాలాల్లో ఉన్న దేశకాలమాన పరిస్థితులకు అద్దం పడుతుందనేది కాదనలేని సత్యం. రెడ్ల చరిత్రను లిఖితపూర్వక ఆధారాలతో చరిత్రగా వ్రాసిన సందర్భాలు చాలా తక్కువ అందుకే...మన రెడ్ల చరిత్ర లభ్యత చాలా తక్కువగా ఉంది. కానీ, వివిధ కాలాలలో లభ్యమైన సాహిత్యాన్ని పరిశీలించినట్లయితే... మన చరిత్రను పరిగ్రహించవచ్చు. రెడ్డి జాగృతి పత్రిక రెడ్ల చరిత్రను, ఆధారపూర్వకంగా మీ ముందుకు తెచ్చే ప్రయత్నం చేస్తాము.

ప్రాచీనాంధ్ర కావ్యాలలో మల్లికార్జున పండితారాధ్యుల వారి శివతత్వ సారము గ్రంధంలో " రట్టళ్లు " అని, శ్రీకృష్ణదేవరాయలు రచియించిన ఆముక్త మాల్యద యందు " రడ్డు " అని, తెనాలి రామకృష్ణ విరచిత " పాండురంగ మహాత్మ్యం యందు " రడ్డులు " అని, మల్లారెడ్డి రచియించిన శివ ధర్మోత్తరంలో " రడ్డి " అని, తంజావూరి రఘునాధరాయల రామాయణంలో " రెడ్డి " అని, చేమకూర వేంకటకవి సారంగధర చరిత్రములో " రడ్డి " అనే పదాలు కనిపిస్తుంటాయి.

రూపాంతరములో ఇదే రెడ్డి గా మారిందని చరిత్రకారుల అభిప్రాయం.

గుంటూరు జిల్లాలోని ఎర్రబాలెంలో లభించిన శిలా శాసనంలో రట్టడి పదం గమనించవచ్చు. రెడ్డిక అనేది ఒక అధికారాన్ని చూపించే పదంగా వ్రాయబడినది. సంస్కృత భాగము శిలాశాసనములలో రాష్ట్రకూటులుగా వ్రాసిన పదాన్నే, తెలుగు శాసనంలో మాత్రం రట్టడిక అని వ్రాయబడినది. 18 శతాబ్ధంలో ఆంధ్రదేశములో రట్టగుడి, రట్టగుడ్లు అనే తెగవారు ఉన్నారు. రట్టగుడి అంటే చిన్న చిన్న భూబాగాలకు అధికారులు అనే అర్థాన్ని ఇస్తాయి. రెడ్డి వంశముల గురించి అధ్యయనం చేసేందుకు పలు శాసనాలు, దేవాలయాలు, శిల్పములు, నాణెములు, చారిత్రక కట్టడములు, విదేశీయులు వ్రాసిన విదేశీయుల వ్రాతలు, చరిత్రకారుల విశిష్ట కృషి వలన రెడ్డి పాలకుల, పాలితుల పరిపాలనాంశములు, వంశములు గురించి అధ్యయనం చేసిన మీదట కొన్ని విషయాలు అర్థం చేసుకోవచ్చు.

శ్రీనాధుని భీమేశ్వర పురాణంలో ఎర్రాప్రగడ హరివంశంలో ప్రస్థావనఉంది. అంటే రాజమహేంద్రవరంలో వేమారెడ్డి వంశంవారని తెలుస్తుంది. అదే విధంగా రేచర్ల రెడ్డి వంశం, చెఱకు రెడ్డి వంశం, మల్యాల రెడ్డి వంశం, కోరుకొండ రెడ్డి వంశాల గురించి ప్రస్థావించబడి ఉంది. సాహిత్యంలో శాసనాల ఆధారంగా సాహిణి, దొంతి, వెల్లచెరి, రేచర్ల, గోన, వావిలాల, సూరమ రెడ్డి, కొలిపాక, కొప్పుల రెడ్డి, ఎరబోలు, భోగాధి....ఇలా ఆంధ్రదేశమంతటా చెప్పబడ్డాయి. వడ్లు ఎన్ని రకాలో రెడ్లు అన్ని రకాలని గ్రామ వ్యావహాంతరాన్ని బట్టి మన విస్తృతి అర్థం చేసుకోవచ్చు.

## మన ప్రతి అడుగు సమాజం కోసం... మరి సమాజంలో మన స్థితి ప్రశ్నార్థకం...

ఉస్మానియాలో వందేమాతరం ఉద్యమానికి అచ్యుత రెడ్డి నాయకత్వం వహిచాడు. తెలంగాణ ఉద్యమ సమితికి వెంకట రాంరెడ్డి కార్యదర్శిగా ఉన్నాడు. నిజాంపాలన అంతం కోసం హైద్రాబాద్ కాంగ్రెస్ ఏర్పడింది. దానిలో ముందువరసలో కొండా వెంకటరంగారెడ్డి, మర్రి చెన్నారెడ్డి నాయకత్వం వహించారు. సాహిత్యరంగంలో సురవరం ప్రతాపరెడ్డి, సినారె, పాకాల యశోదారెడ్డి, ఎంతోమంది విశేష కృషి అందించారు.




69 ఏళ్ల ఉద్యమంలో కూడా కెవి రంగారెడ్డి, చెన్నారెడ్డి ఆ తరువాత ఇంద్రారెడ్డి, జానారెడ్డి వారి బాటలో కొనసాగారు. మలి దశ ఉద్యమంలో కోదండరాంరెడ్డి గారు కీలక పాత్ర పోషించారు. ఉద్యమంలో అసువులు బాసిన మన వీరులు వేనుగోపాల్ రెడ్డి, ఇషాన్ రెడ్డి, యాదిరెడ్డి, రాజిరెడ్డి ఇంకెందరో... తెలంగాణ అస్తిత్వంలో పాలుపంచుకున్నారు. కాని నేడు అబివృద్దిలో మాత్రం శూన్యం. జనాబాలో దాదాపు 15 శాతం ఉన్నా రెడ్లు అందులో 90 శాతం కడు పేదరికంలో ఉన్నారు.

# మహిపాల్ రెడ్డి జీవితం ఆదర్శప్రాయం...సజ్జనార్

అతి వేగం ఎన్నో అనర్థాలకు కారణమవుతోంది. మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రతీ రోజూ ఏదో ఒకచోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే మార్చి 27వ తారీఖు శనివారం కేపీహెచ్‌బీ పరిధిలో ఏఎస్ఐ మహిపాల్ రెడ్డి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను చేపట్టారు. నిజాంపేట రోడ్డులో నిర్వహించిన ఆ తనిఖీల్లో ఏఎస్ఐ మహిపాల్ రెడ్డి, హోంగార్డు కూడా ఉన్నారు. అయితే అదే సమయంలో మద్యం మత్తులో ఉన్న క్యాబ్ డ్రైవర్ వారిని ఢీకొట్టాడు.

ఈ ఘటనలో మహిపాల్ రెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. ఆయన్ను వెంటనే స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మూడు రోజుల పాటు ఆయనకు ఆసుపత్రిలో చికిత్స జరిగింది. చివరకు చికిత్స పొందుతూనే ఆయన మరణించారు. ఆయన మృతికి సంతాపం తెలియజేశారు. కాగా, మహిపాల్ రెడ్డి అవయవాలను కుటుంబ సభ్యులు దానం చేశారు.



అదనపు డీజీపీ సజ్జనార్ మహిపాల్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ అంత్యక్రియల్లో మహిపాల్ రెడ్డి పాడెను సజ్జనార్ మోశారు. అంత్యక్రియల ఖర్చులకు సజ్జనార్ రూ.50 వేలు వ్యక్తిగత సహాయం చేశారు. విధి నిర్వహణలో ఆయన ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మహిపాల్ రెడ్డి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి శాఖ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ❊

# మనసున్న మా రాజు... ఈ సరస్వతి పుత్రుడు.

ఈ పక్కన ఉన్న చిత్రంలో కనిపిస్తున్న గొప్ప విద్యాదాత శ్రీమాన్ **భీమిడి పెద్ద పెంటారెడ్డి గారు.** హైదరాబాద్ నగరంలో బడంగిపేట నగర పంచాయితీ పరిధిలో రిజిస్టర్ అయిన తమ స్వంత వ్యవసాయ భూమి అక్షరాల 16 ఎకరాలు శ్రీ సరస్వతీ విద్యాపీఠం వారి (శిశుమందిరం), విద్యాభారతి విజ్ఞాన కేంద్ర పాఠశాల కోసం సమర్పించారు. కొన్ని కోట్ల రూపాయల విలువైన భూమిని సరస్వతీమాతకు దానంగా సమర్పించిన ఈయన నిజమైన విద్యావంతుడు. ఎందుకంటే భగవంతుడిని తెలుసుకోవడమే నిజమైన విద్య.. మనిషి జన్మకు వెనుక ఉన్న పరమార్థం తెలుసుకోవడం మన విధి. అది తెలిసిన ఈయన కోట్ల రూపాయల భూమిని దానం చేశాడు. మనందరికంటే ఈయన నిజమైన విద్యావంతుడు అని శ్రీమన్నారాయణ చిన్నజీయర్ స్వామీజీ అన్నారు.



# రెడ్డిగారి కోట

- నల్లా సాయి రెడ్డి

గాలి కదలిక కూడా వినిపించేంత నిశ్శబ్ధం...గుండెల్లో ఇంకిపోయిన నిరాశ. కనుల చివర నుండి నేలరాలిన కన్నీటి చుక్క..బహుశా ఇదే ఆఖరి గుండె తడి అనేంత ఆర్థ్రత. ముఖంపై నిస్తేజం ఛాయలు. అణచుకున్న ప్రతీ వేదన... గుండె దిటవు చేసుకొని బ్రతుకుతున్న ప్రాణం...కొట్టుమిట్టాడుతున్నట్లుంది. ఇంటిపైకప్పు నుండి చిన్న పెచ్చు రాలి..అందేంత దగ్గరగా పడింది. శక్తి కూడదీసుకొని..ఆ చిన్న పెచ్చు చేతిలో పట్టుకుని ఓ నిస్తేజపు నవ్వు...ఎదురుగా రూపాలైతే ఉన్నాయి. మనుషులే అందనంత దూరంలోకి వెళ్లిపోయారు.

" అవును...నేను మాత్రం ఇదంతా చూసి బ్రతికి ఉన్నాను ఎందుకు...? బహుశా..నా ఖర్మ కాండ కూడా నా చేతే చేయిస్తావా...? ఏంటి దేవుడా...! నా పిచ్చిగానీ, నువ్వు ఇంకా ఎక్కడున్నావు... కొందరికి చేరువలో...మేమంతా నీకు చేరువలో...జానకీ నువ్వు నాకు ఇచ్చిన మాట తప్పి వెళ్లిపోయావు... నా చావు వరకు నీ తోడు ఉంటానని ప్రమాణాన్ని మరచి పోయావా..? కొడుకు పుట్టాడు తలకొరివి పెడతాడని ఆశపడ్డాను...పున్నామ నరకం నుండి తప్పించడం మాట అటుంచి, ఇలా దిక్కులేని వాడిని చేసి, నా చేత తలకొరివి పెట్టించుకున్న మహానుభావుడివి కదా...ఆకాశం లాంటి నా కుటుంబానికి ఆనందాల వెన్నెలపంచే చందమామ నా కూతురు అని, నిన్ను చేతిలోకి తీసుకొని అనుకున్న మాటలన్నీ గుర్తే ఉన్నాయి.. ఇలా మమ్ముల్ని వదిలి వెళ్లిపోయావు...మరి ఇంతటి కోటలాంటి ఇంటిలో స్మశానం పిలుపు కోసం ఎదురుచూసే నేను ఎందుకు ఉన్నానో తెలియదు..." కుంకుమ బొట్టు పెట్టి పూలమాలు వేసి ఉన్న ఆ ఫోటోకు సమీపంగా వెళ్లి..కీ॥శే॥ జా...న..కి...రె...డ్డి..అంతకన్నా ముందుకు కదలలేదు చూపు...చేతిలో ఉన్న రాతి ముక్క తీసుకొని...పేరు చివర ఉన్న పదాన్ని చెరిగిపోయేలా.. .గీకుతున్నాడు..." రెడ్డి గారూ...రెడ్డి గారూ... బయటనుండి ఎవరో పిలుస్తున్నట్లు ప్రతిధ్వనిస్తున్న ఇల్లు...వాకిటి గుమ్మం వైపు చిన్న వెలుగు. కదలడానికి కూడా శక్తిలేని ఆ దేహంలో ఉన్న కాస్తంత శక్తిని కూడదీసుకొని... చేతిలో ఉన్న రాయిని విదిలించాడు. పిలుపు విన్న ప్రతీసారీ...మెదడులో ఉన్న నరాలన్నీ మెలిపెట్టి తెంచేస్తున్న బాధ...హృదయంలో చాలా అలజడి.

కోటలాంటి పెద్ద ఇల్లు... ఆ ఇంటి గుమ్మం దగ్గర దర్జాగా కూర్చున్న సింహం విగ్రహం.. ఆ ఇంటికి సమీపంలోకి రావాలంటే కూడా దైర్యం చాలనంత పెద్ద రాజప్రాసాదం లాంటి భవనం. ముందు పూలచెట్లు..ఆ ముందు భాగంలో గణపతి విగ్రహం ఉండే చిన్న మండపం. చుట్టూ బలమైన ప్రహరీ గోడ ప్రతీక్షణం ఊళ్లో నుండి వచ్చే జనాలతో కలకలలాడుతుండే ఇల్లు...ఇప్పుడు పూర్తిగా తలవాల్చేసింది...ఆ చీకటి గదిలో నుండి బయటకి వచ్చి కూర్చున్నాడు రాఘవ రెడ్డి. చల్లని గాలులు అతని హృదయవేదనను చల్లార్చలేవు. తల పగిలిన సింహం విగ్రహం...విలవిలలాడుందేమో బాధకి అన్నట్లు మకిలిపట్టిపోయి...వర్షం నీళ్ళ, దుమ్ము

చారికలు...అలవాటు ప్రకారం సింహం తలమీద చెయ్యివేసి నిలబడాలనే ప్రయత్నం..శరీరంలో సత్తువ సహకరించలేదు. సకలపూజలతో కళకళలాడే గణపతి మండపం...పైకప్పు సగం పగుళ్లు...ఆ పగుళ్ల సందులో నుండి రావిమొక్కలు...నిస్తేజంగా నవ్వుకున్నాడు రాఘవరెడ్డి. ఎందుకో తెలియదు...ఈ రోజు ఇంత వేదనలోనూ..తెలియని ఒక ఆనందం, మనస్సు తేలికగా అనిపించింది. సింహం విగ్రహం పక్కగా ఉన్న గద్దెమీద కూర్చొన్నాడు.

" అయ్యా...రెడ్డి గారూ..." మగతలాంటి మత్తులో నుండి, జ్ఞాపకాల దొంతరలో పరుగులు పెడుతున్న రాఘవ రెడ్డికి ఆ పిలుపు సుపరిచితమే. ఔను...అతనే... మల్లయ్య... రాఘవరెడ్డి చిన్నతనం నుండి ఇంట్లో పనులు చేస్తూ..ఉండేవాడు, పనోడు అనేకన్నా మనోడు అనేంతగా కుటుంబంలో ఒక మనిషిలా కలిసిపోయాడు.. దాదాపుగా రాఘవ రెడ్డికన్నా 20 సంవత్సరాలు పెద్ద వయస్సు మల్లయ్యది. గత కాలపు వైభవానికి, నేటి కాలపు నిస్తేజానికి ప్రత్యక్ష సాక్షి.. " అయ్యా...ఈ కొంచెం తినండయ్యా... మన ఊరి రామాలయంలో ఉత్సవాలు జరుగుతున్నాయి కదా...అక్కడ నుండి తీసుకొచ్చానయ్యా...ఈ కొంచెం తినండయ్యా...బాగా నీరసంగా అయ్యారు..." మూట కట్టుకొచ్చిన పెరుగన్నం తినిపించే ప్రయత్నం. " మల్లయ్యా... రాముడు పెరుగన్నం ప్రసాదంగా ఎప్పటి నుండి తింటున్నాడయ్యా... అయినా..ఈ మాట ఇప్పటిది కాదు...గత ఆరునెలలుగా ఉత్సవాలు జరుగుతున్నాయా...?" నిస్సత్తువ నిండిన చూపులతో ఉన్న రాఘవ రెడ్డి ముఖంలోకి చూస్తూ...దు:ఖాన్ని అణచుకోలేక పోయాడు. పెట్టే చేయ్యేగాని...ఎవరి సాయం కోరుకోని రాఘవరెడ్డిగారి ఠీవి ఎక్కడా...నలుగురు పెద్దమనుషులను సైతం తన మాటచేత హడలెత్తించి పేదవాడికి న్యాయం చేసేలా చేసే ఆ రెడ్డి సింహం ఎక్కడా...? అయ్యా..నాకీ సాయం కావాలి అని చేయిచాచిన అందరిని తన వాళ్లుగా అక్కున చేర్చుకున్న ఆ మహామనిషి ఎక్కడా...గుక్కెడు మెతుకులు తినడానికి కూడా సహకరించని ఈ ఆకారం ఎక్కడా...గతాన్ని తలచుకొని ధారాపాతంగా కళ్లలో నీళ్లు...మల్లయ్యకి తెలుసు ఆ రెడ్డిగారి వైభవమంతా... ఏమైపోయిందో... ప్రస్తుతానికి ఏమయిందో..సంక్రాంతిని తలపించే ముగ్గులతో, ప్రతి గుమ్మం మంగళకరమైన మామిడి తోరణాలతో...రెడ్డి గారింటి భోజనం రుచిచూడని వాడే ఈ ఊళ్లో లేరంటే..నమ్మలేనంత ఉదారమైన మనిషి.. ఆలయాలలో ఏ ఉత్సవాలు నిర్వహించినా దానికి అయ్యే ఉత్సవాల ఖర్చంతా మంగళ లాంఛనాలతో ఈ కోట నుండి బయలు దేరేవి కదా...మరిప్పుడు...పూలమొక్కలు ఎప్పుడో ఇంటి లక్ష్మితో సహా దహనమయ్యాయి. సుగంధాల పరిమళాలతో అలరారే గదులన్నీ గబ్బిలాల వాసనతో నిండుకున్నాయి..ఈ రోజో రేపో రెడ్డిగారి ప్రభ రూపుమాసి పోనుందన్నట్లు...పగుల్లిచ్చిన ఆ కోట గోడలు... మకిలిపట్టుకున్న చలువరాతి తాపడం చేసిన గదుల్లో నేల ప్రతి చోటు ఒక వైభవానికి ప్రతీక.

వయసుకు మించి వార్థక్యం ఆవహించిన ఆ శరీరం ఇంకా సహకరించనందేమో...చేతిలో పట్టుకున్న విస్తరాకు జారి నేలమీద పడింది. "మ..ల్ల...య్యా...చూడు..ఈ శరీరం కూడా నాకు సహకరించనంటుంది...నన్ను ఊయలలో పడుకోబెట్టినప్పుడు ఏడిస్తే...నువ్వే వచ్చి ఓదార్చేవాడివట... మరిప్పుడు కూడా తట్టుకోలేనంత

**(తరువాత భాగం వచ్చే రెడ్డి జాగృతి సంచికలో...)**

# రెడ్డి జాగృతి మహా ప్రస్థానంలో కొన్ని మైలురాళ్లు...

| | |
|---|---|
| 1. ఛలో హైదరాబాద్ – రెడ్డి జనుల విస్తృత స్థాయి సమావేశం | – 20 నవంబర్ 2016 |
| 2. ఛలో అసెంబ్లీ – అసెంబ్లీ ముట్టడి, ఇందిరా పార్క్ నుండి ర్యాలీ | – 27 డిసెంబర్ 2016 |
| 3. నెల్లూరు – ఆంధ్రప్రదేశ్ దశ దిశ సదస్సు – నెల్లూరు పట్టణం | – 16 జనవరి 2017 |
| 4. కర్నూలులో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశం, కర్నూలు | – 21 జనవరి 2017 |
| 5. యాదాద్రి రెడ్డి బంధువుల విస్తృత స్థాయి సమావేశం, యాదాద్రి | – 22 జనవరి 2017 |
| 6. కొండవీడు కోటపై గణతంత్ర దినోత్సవ వేడుకలు, కొండవీడు | – 26 జనవరి 2017 |
| 7. బెంగుళూరులో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశం | – 28 జనవరి 2017 |
| 8. సూర్యాపేట రెడ్డిజాగృతి జిల్లా కేంద్ర కార్యాలయ ప్రారంభోత్సవం | – 12 ఫిబ్రవరి 2017 |
| 9. ఎల్లారెడ్డి పేట రెడ్డి జనుల విస్తృత స్థాయి సమావేశం | – 19 ఫిబ్రవరి 2017 |
| 10.రాజన్న సిరిసిల్ల రెడ్డి జనుల విస్తృత స్థాయి సమావేశం | – 05 మార్చ్ 2017 |
| 11.ఛలో నాగర్‌కర్నూల్, రెడ్డి జనచైతన్య సదస్సు | – 26 మార్చ్ 2017 |
| 12. ఛలో సూర్యాపేట,రెడ్డి జనచైతన్య సదస్సు | – 02 ఏప్రిల్ 2017 |
| 13. ఛలో వికారాబాద్, రెడ్డి జనచైతన్య సదస్సు | – 13 ఆగస్ట్ 2017 |
| 14. భద్రాది – కొత్తగూడెం జిల్లా రెడ్డి సమావేశం | – 17 ఆగస్ట్ 2017 |
| 15. మంచిర్యాల్ రెడ్డి కమిటీ ప్రకటన సమావేశం | – 20 ఆగస్ట్ 2017 |
| 16. కొత్వాల్ వెంకట్రామా రెడ్డి 149 జయంతి ఉత్సవాలు | – 22 ఆగస్ట్ 2017 |
| 17. రెడ్డి మేధోమధన సదస్సు 16, 17 జేవ్యాలీ రిసార్ట్స్ | – 16 సెప్టెంబర్ 2017 |
| 18. కరీంనగర్ – హుజూరాబాద్ రెడ్డి జనచైతన్య సదస్సు | – 04 అక్టోబర్ 2017 |
| 19. వరంగల్ జిల్లా జన జాగృతి సమావేశం, హన్మకొండ | – 29 అక్టోబర్ 2017 |
| 20. వనపర్తి రెడ్డి జిల్లా సమావేశం, | – 30 అక్టోబర్ 2017 |
| 21. వికారాబాద్ రెడ్డి జాగృతి సమావేశం, వికారాబాద్ | – 05 నవంబర్ 2017 |
| 22. యాదాద్రి జనజాగృతి సమావేశం, యాదాద్రి | – 16 నవంబర్ 2017 |
| 23. యాదాద్రి రాజాపేట జనజాగృతి సమావేశం | – 03 డిసెంబర్ 2017 |
| 24. రెడ్డి జాగృతి మహిళా విభాగం సమావేశం | – 02 జనవరి 2018 |
| 25. తెలంగాణ వ్యాప్తంగా ప్రతీ జిల్లా కేంద్రాలలో మహాదీక్ష | – 27 ఫిబ్రవరి 2018 |
| 26. రెడ్ల సమరభేరి, వెంకట్రామా రెడ్డి గ్రౌండ్స్, హైదరాబాద్ | – 27 మే 2018 |
| 27. ఉప్పల్ నియోజకవర్గ రెడ్డి జనుల సదస్సు | – 05 ఏప్రిల్ 2017 |
| 28. శేరిలింగంపల్లి నియోజక వర్గ రెడ్డి జనుల సమావేశం | – 08 ఏప్రిల్ 2017 |
| 29. కుత్బుల్లాపూర్ నియోజక వర్గ రెడ్డి జనుల ఆత్మీయ సదస్సు | – 12 ఏప్రిల్ 2017 |
| 30. సికిందరాబాద్ కంటోన్మెంట్ రెడ్డి జనుల సదస్సు | – 14 ఏప్రిల్ 2017 |
| 31. రెడ్డి భరోసా యాత్ర, అధ్యయన యాత్ర | – 05 జనవరి 2018 |
| 32. 605వ, యోగి వేమన జయంతి ఉత్సవాలు ( ట్యాంక్‌బండ్ ) | – 19 జనవరి 2017 |
| 33. రెడ్డి మార్చ్ ( ట్యాంక్‌బండ్‌పై సాగిన ర్యాలీ ) | – 30 మార్చ్ 2017 |

# ప్రతీ అడుగు, పేదరెడ్ల సంక్షేమం కోసం-ఇదే మా నినాదం

రెడ్డి జాగృతి నిరంతరం రెడ్డి బిడ్డల శ్రేయస్సును కాపాడుకుంటూనే పోరాటాన్ని ముందుకు నడిపించేందుకు శ్రమిస్తుంది. మనకు రావలసిన హక్కుల సాధనకై, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాన వర్తింపుకోసం పరిశ్రమిస్తున్నాము. దీనిలో భాగంగా చేస్తున్న కొన్ని కార్యక్రమాలను గురించిన చిరు వ్యాసం.

## వినతి పత్రాల సమర్పణ

రెడ్డి విద్యార్థి యువతకు - రైతులకు, గ్రామీణ స్థాయిలో పేద రెడ్ల పరిస్థితిని, రెడ్డి జాగృతి తన డిమాండ్లను , సవివరంగా వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. 70 ఏళ్ళ నాటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగం అగ్రవర్ణంగా జమకట్టి ఆ పరిస్థితుల దృష్ట్యా ఎటువంటి రాయితీలను, రిజర్వేషన్లను లేకుండా చేశారు.

కానీ నేటి పరిస్థితులు పూర్తిగా వేరనీ, నేటి పరిస్థితుల దృష్ట్యా రెడ్డి జాతిలో ఆర్థికంగా, సామాజికంగా వెనకబాటు తనంలో ఉన్న వారికి కూడా సమాన అవకాశాలు కల్పించాలనీ విజ్ఞప్తి చేస్తూ , తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కడియం శ్రీహరి గారికి శ్రీ మోహమ్మద్ ఆలీ గారికి మరియు మంత్రివర్యులు శ్రీ నాయిని నర్సింహా రెడ్డి గారికి, శ్రీ హరీష్‌రావు గారికి, శ్రీ జూపల్లి కృష్ణారావుగారికి, మరో మంత్రివర్యులు శ్రీ జగదీశ్వర్ రెడ్డి గారికి వినతి పత్రాలను రెడ్డి జాగృతి బృందం సమర్పించడం జరిగింది.

## కర్ణాటక రాష్ట్ర రెడ్డి బంధువులతో...

కర్ణాటక రాష్ట్రాలలో రెడ్డి బంధువులను కలిసి రెడ్డి జాగృతి కర్ణాటక, రెడ్డి హెల్ప్‌లైన్ సంయుక్త వేదికను ఏర్పాటు చేయుటకు అవసరమైన కార్యవర్గాన్ని ప్రకటించుటకు మరియు ఏర్పాటుకు చెందిన అంశాలను రెడ్డి బంధువులతో చర్చించడానికి ఫిబ్రవరి 7న, శ్రీకారం చుట్టి, కార్యవర్గాన్ని నిర్ణయించారు.



## సూర్యాపేట జిల్లా కార్యాలయం

భవిష్యత్తులో చేపట్టబోయే పోరాటాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించుటకు వీలుగా తెలంగాణ జిల్లా కేంద్రాలలో కార్యాలయాలను విస్తరింపజేయడంలో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో , జాతీయ రహదారికి చేరువలో " సూర్యాపేట జిల్లా కేంద్ర కార్యాలయాన్ని " 12 ఫిబ్రవరి 2017, ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవం నిర్వహించారు.

అనంతరం జిల్లా పరిధిలో రెడ్డి బంధువులతో కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టెంగారి మాధవ రెడ్డి గారు మాట్లాడుతూ కార్యాలయం ద్వారా పరిసర గ్రామీణ ప్రాంత రెడ్డి యువత, రైతు, సంక్షేమం కోసం రెడ్డి జాగృతి ఎల్లప్పుడూ పనిచేస్తుందన్నారు. నిరుపేద రెడ్లకు

అండగా నిలిచేందుకు ఏనాడు వెనుకాడబోననీ, మనకు రావలసిన హక్కులు, ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమపథకాలు మిగిలిన కులాల వారితో సమాన స్థాయిలో పేదరెడ్లకు కూడా అందించే వరకు కలిసి పోరాడాలనీ కాంక్షించారు.

## కర్ణాటక రెడ్డి బిడ్డ జనార్థన రెడ్డితో...

రెడ్డి జాగృతి జాతీయ బృందం ఫిబ్రవరి 14 వ తేదిన కర్ణాటక రెడ్డి బిడ్డ గాలి జనార్థన రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలుసుకుంది. ఈ సందర్భంగా రెడ్డి జాగృతి చేస్తున్న పోరాటాలు, రెడ్డి హెల్ప్‌లైన్ ద్వారా అందిస్తున్న సేవలను కొనియాడారు.

విశ్వవ్యాప్తంగా ఉన్న రెడ్డి బంధువులను ఏకత్రాటిపై నడిపిస్తూ, పేదరెడ్ల సంక్షేమం కోసం, మన హక్కుల సాధనకై పనిచేస్తున్న రెడ్డి జాగృతిని అభినందించారు. రెడ్డి జాతిశ్రేయస్సు కోసం ఎల్లవేళలా తన తోడ్పాటును అందిస్తామనీ, భవిష్యత్తు కార్యక్రమాలను చేపట్టి హక్కుల సాధన దిశగా ముందడుగు వేయాలనీ ఆకాంక్షించారు.

70 ఏళ్లుగా మన ప్రతిభను గుర్తించకుండా , వివక్ష చూపుతూ మనకు ఆత్మక్షోభను మిగులుస్తూ పోతున్నారు. మన హక్కుల సాధన, ప్రభుత్వం అందించే సంక్షేమం అందరితో సమానంగా అందించే వరకు పోరాడాల్సిన సమయం వచ్చేసింది.

భవిష్యత్తు పోరాటాన్ని మరింత ఉధృతపరిచేందుకు అవసరమైన ప్రణాళికలను గురించి చర్చించేందుకు ఫిబ్రవరి 19 వ తేదిన సిరిసిల్ల జిల్లా (పూర్వ కరీంనగర్ )ఎల్లారెడ్డి పేట మండల పరిధిలో సమావేశం నిర్వహించారు.

## ఉయ్యాలవాడ ఉగ్రసింహం స్మృత్యర్థ వేడుకలు

కర్నూలు జిల్లా, బనగాన పల్లెలో " శ్రీ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పార్క్ " నందు బనగానపల్లె రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య భారతావని సాధన కాంక్షతో ఆంగ్లేయుల నిరంకుశత్వ ధోరణిపై కత్తిదూసిన ఆంగ్లేయుల సింహస్వప్నం వర్థంతిని పురస్కరించుకొని స్మృత్యర్థ వేడుకలు నిర్వహించారు.



వికారాబాద్ రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో కూడా శ్రీ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్థంతి సందర్భంగా , భవిష్యత్తు పోరాటాలకు స్ఫూర్తినందించిన మహా కార్యశూరుని పోరాటపటిమను, స్మరించుకున్నారు.

బ్రిటీష్ నిరంకుశత్వంపై కత్తిదూసిన రెడ్డిబిడ్డ, ఉగ్రసింహం శ్రీ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి స్మృత్యర్థ వేడుకల సందర్భాన్ని పురస్కరించుకుకొని, బెంగుళూరులో నిర్వహించిన సభకు రెడ్డి జాగృతి జాతీయ నాయకుల బృందం పాల్గొంది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి భవిష్యత్తు తరాలకు అందించిన పోరాట స్ఫూర్తిని గురించి వక్తలు మాట్లాడారు.

## సేవలను విస్తరిస్తూ...

ఫిబ్రవరి 22 వ తేదిన రెడ్డి జాగృతి కర్ణాటక – కేరళ – పాండిచ్చేరి – తమిళనాడు రాష్ట్రాలకు సేవలను విస్తరిస్తున్నట్లు ప్రకటించారు. ఈ రాష్ట్రాలకు రెడ్డి జాగృతి సంయుక్తంగా అధ్యక్షుడిగా లల్లేష్ రెడ్డి గారికి బాధ్యతలను అప్పగిస్తూ నియామకపత్రాలను అందజేసారు.

ఆంధ్రప్రదేశ్ – తెలంగాణతో పాటుగా పై నాలుగు రాష్ట్రాలకు విస్తరించిన రెడ్డి జాగృతి వేదికను భవిష్యత్తు

కార్యాచణను ప్రణాళికాబద్ధంగా సాగుతుందని, ప్రతీ పేదరెడ్డి బిడ్డకు " రెడ్డి జాగృతి " నేనున్నానని అండగా నిలుస్తూనే హక్కుల సాధనకై నిరంతరం పోరాటాన్ని సాగిస్తుంది.

### ఫేస్‌బుక్ లైవ్ ద్వారా...ప్రతిరెడ్డి చెంతకు...

24 ఫిబ్రవరి 2017న ఒక వినూత్నమైన కార్యక్రమానికి అంకురార్పన జరిగింది. ఫేస్‌బుక్ పోస్ట్‌ల ద్వారా ఇంతవరకు భావజాలాన్ని ప్రతీ రెడ్డి బిడ్డకు చేరే విధంగా చేరవేసినా సరే... గ్రామమూలాలల్లో ఉన్న రెడ్లకు మన ఆశయాలను తెలియజేసే విధంగా " ఫేస్‌బుక్ లైవ్ " ద్వారా మొట్టమొదటగా రెడ్డి జాగృతి వేదిక ఏర్పాటు, ఆశయాలను గురించి వివరించేందుకు వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టెంగారి మాధవ రెడ్డి ఈ కార్యక్రమంలో మాట్లాడి స్వగతోపన్యాసంతో ప్రారంభించారు.

ఈ లైవ్‌కు విశేషంగా స్పందించిన రెడ్డి బిడ్డలు ఈ లైవ్ కార్యక్రమాన్ని తిలకించేందుకు అత్యంత ఆసక్తి చూపించి ఘనవిజయం దిశగా నడిపించారు.

## మీ గొంతుకై ప్రశ్నించే...

(17వ, పేజి తరువాత...)

నుండి ముందుకు సాగి రెడ్డి అధ్యయన భరోసా యాత్ర నిజమాబాద్ జిల్లాలో రామగుడ, దుబా, బోర్లం,సుద్దలం, మోపలు, ధరవల్లి గ్రామాలలో జరిగిన రెడ్డి అధ్యయనం, భరోసా యాత్రకు మద్దతు ఇచ్చిన రెడ్డి బంధువులకు కృతజ్ఞతలు తెలిపారు.

రెండో రోజు నిజామాబాద్ జిల్లాలో కమ్మర్ పల్లి, రేకులపల్లి, "పెరుగట్ల తదితర గ్రామాలలో ఈ యాత్ర సాగింది. జన్నారంలో – విజయవంతంగా సాగిన రెడ్డి భరోసా యాత్ర మంచిర్యాలకు – సాగుతున్న రెడ్డి అధ్యయన మరియు భరోసా యాత్ర కొనసాగింది. రాత్రి చీకటి, చలిని అధిగమిస్తూ రెడ్డి జాగృతి బృంధం, రెడ్డి బంధువులు కలిసి సమావేశం నిర్వహించారు.

హిమ్మత్ నగర్ ఆగ్రామం మారం వల్లెలో ఆత్మహత్య చేసుకున్న మారంమధుకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన రెడ్డి జాగృతి సభ్యులు మాట్లాడుతూ మన హక్కులు, సంక్షేమం సాధించుకునే రోజు... మరెంతో దూరం లేదన్నారు. ఇన్నాళ్ళుగా ఎన్నో కష్టాలకు ఓర్చుకొని భరిస్తూ వచ్చాము.

మన పోరాటం ఫలితాలు అందబోతున్న ఈ తరుణంలో ఆత్మసైర్యం కోల్పోవద్దన్నారు. పోరాడి సాధించుకుందామని దానికోసం రెడ్డి జాగృతి మీ వెంట నిలుస్తుందన్నారు. తుమ్మనపల్లి గ్రామం హుజురాబాద్ మండలంలో నిరుద్యోగ విద్యార్థి తన ప్రతిభకి తగిన గుర్తింపు రాలేదని తన పరిస్థితులను గురించి వివరించారు. ఇలా అడుగడుగునా, రెడ్డి బంధువుల ఆదరాభిమానాల మధ్య ప్రారంభమైన యాత్ర గ్రామాలలో రెడ్డి బంధువులు, రైతులు, విద్యార్థులతో మమేకమవుతూ.. ప్రభుత్వ ఫలితాలకు రిజర్వేషన్లు మోకాలడ్డి అగమ్య గోచరంగా ఉన్న పేద రెడ్డి బ్రతుకు చిత్రాన్ని ఆకలింపు చేసుకున్న రెడ్డి జాగృతి నిరంతరం రెడ్డి సంక్షేమం, హక్కుల సాధనకై పోరాడుతూనే , రెడ్డి బంధువులకు స్నేహహస్తాన్ని అందించేందుకు నిరంతరం పాటుపడతామని సభ్యులు తెలిపారు.

రాజబహద్దూర్ వెంకట్రామా రెడ్డి సొసైటీ లోగో

# కోటప్పకొండ సైరా చిన్నప రెడ్డి ఘటనకు 112 ఏండ్లు

గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెం మోతుబరి రైతు కుటుంబానికి చెందిన గాదె సుబ్బారెడ్డి లింగమ్మ దంపతులకు రాయపరెడ్డి, రామిరెడ్డి, చెన్నారెడ్డి, కోటిరెడ్డి, నాగిరెడ్డి తర్వాత ఆరవ సంతానంగా 1864లో చిన్నపరెడ్డి జన్మించాడు. చిన్నపరెడ్డికి చదువు పెద్దగా అబ్బలేదు.

కానీ కత్తిసాము కర్రసాము గుర్రపు స్వారీ వంటి అస్త్ర విద్యల్లో ఆరితేరాడు. రామాయణ మహాభారతం కథల్ని సమూలంగా ఔపాసన పట్టాడు. మంచితనం... మానవత్వం... పుష్కలంగా కలిగివున్న చిన్నపరెడ్డి తన చిన్నతనం నుండే పేదలను ఆకట్టుకున్నాడు. ప్రజల బాగుకోసం ఉన్నతి కోసం జీవితాన్ని ధారపోసాడు. చుట్టుపక్కల గ్రామాలను అధీనంలో ఉంచుకుని, తమ ప్రాంతంలో పాలేగార్ వ్యవస్థ లేకపోయినా "నపాలెగార్ " గా ప్రజలచేత పిలవబడి, పాలనా దక్షతకు పరోపకారానికి ప్రతీకగా మిగిలిన ఇతడే .... ఇదే ప్రజల చేత సై సైరా చిన్నపరెడ్డి....అనిపించుకున్నాడు కూడా! ఇక్కడ నపాలెగార్ అంటే పాలించేవాడు అని అర్థం.

పరాక్రమవంతులకు, వ్యూహప్రతివ్యూహాలు నడిపే రాజనీతిజ్ఞులు ఈ పదవికి అర్హులుగా చెప్పవచ్చు. దత్తమండలాలు ప్రాంతంలో ప్రధానంగా పాలెగాళ్ళ వ్యవస్థ ప్రతిష్టాత్మకంగా కొనసాగింది. ఈ ప్రాంతంలో మొత్తం 80 మంది పాలెగాళ్ళు ఉండేవాళ్ళు. ఈ వ్యవస్థ ప్రభావం తర్వాతి కాలంలో పలనాడు ప్రాంతంలో చిన్నపరెడ్డిలో కనబడింది అని మాత్రం చెప్పవచ్చు. నచేబ్రోలు నరెడ్డిపాలెం పరిసర ప్రాంతాలను చిన్నపరెడ్డి తన గుప్పిట్లో ఉంచుకున్నాడు. చిన్నపరెడ్డి అజమాయిషీలో ఉన్నది చేబ్రోలు పరిసర ప్రాంతమే అయినప్పటికీ మద్రాసు నగరం వరకు వీరికి అనుచరులు ఉండేవారు. ఆంధ్రరాష్టంలో గుంటూరు జిల్లా 1906 లో ఏర్పాటు చేయబడింది. అంతకు పూర్వం గుంటూరు పరిసర ప్రాంతాలు చిన్న చిన్న రాజ్యాలుగా కొనసాగేవి. వీటిలో చిన్నపరెడ్డి ఇలాఖ ఒకటి. ఇది కేవలం అనధికార ప్రజల రాజ్యం.

## కోటప్పకొండ ఘటన :

1909 ఫిబ్రవరి 18 వ తేదీ.కోటప్పకొండ వద్ద మహాశివరాత్రి జాతర ఉత్సవాలు రుగుతున్నాయి. ఆనవాయితిగా యధావిధిగా ఎడ్ల బండ్లల్లో ప్రభలను అలంకరించుకుని కోటప్పకొండ బయలుదేరాడు సై సైరా చిన్నపరెడ్డి. దారుల వెంబడి జనాలు కూడా ఎప్పట్లా బారులు తీరి ఉన్నారు. అందరికి ముందుగా ఎత్తయిన ప్రభతో సాగిపోతున్న చిన్నపరెడ్డి బండి మీదే అందరి చూపులు ఉన్నాయి.

అందరి ఉత్సాహం ఉత్తేజాన్ని నింపుతుండగా ఎడ్ల బండ్లు చేబ్రోలు దాటాయి. నాదెండ్ల గ్రామం వద్ద అనూహ్య సంఘటన ఎదురయ్యింది. పెత్తందార్ల అనుచరులుగా కొందరు గ్రామస్థులు చిన్నపరెడ్డి బండ్లను అడ్డుకుంటూ దారికి అడ్డంగా తాళ్లు కట్టి భైఠాయించారు.

చిన్నపరెడ్డి బండ్లు ఆగిపోయాయి. అడ్డుతగిలిన గ్రామస్థులు చిన్నపరెడ్డిని వెనక్కి వెళ్ళమని అరవడం మొదలెట్టారు. ఇది చేబ్రోలు కాదని గుర్తు చేస్తూ మరీ అరవడం మొదలెట్టారు. అందుకు చిన్నపరెడ్డి ఎంత మాత్రం జంకలేదు. బండి దిగి, అడ్డు తగిలిన జనాలతో మంతనాలు వెళ్తున్నట్టుగా నటించాడు. అది చూసి జనాలు పక్కకు జరిగారు. ఇంకేం? అదే ఉదుటన బండి మీదకు

సింగంలా లంఘించి బండిని ముందుకు ఉరికించాడు. దెబ్బకు తాళ్లు తెగిపోయాయి. బండెనుక బండ్లు అదే వరుసలో ముందుకు ఉరికాయి. అద్దుతగిలిన జనాలు ఏమీ చేయలేకపోయారు. జనాలను ఉసిగొల్పిన పెత్తందార్లు మాత్రం పరిస్థితికి ఒక్కసారిగా ఖంగు తిన్నారు. అవకాశం వస్తే చిన్నపరెడ్డిని మట్టు పెట్టాలని లేదా కనీసంగా అవమానించాలని ఎదురుచూస్తున్న తొత్తులకు ఈసారి కూడా చిన్నపరెడ్డి తీరు భంగపాటునే కలిగించింది. రెట్టించిన జాతర సమీపించిన చిన్నపరెడ్డి జాతరలో అదే బండిమీద తిరుగాడుతూ "వందేమాతరం – మనదే రాజ్యం " అంటూ సింహనాదం చేసాడు. అది చిన్నపరెడ్డే అని బ్రిటిష్ సైన్యానికి తెలియంది కాదు. విషయం వెంటనే కలెక్టర్‌కు చేరింది. కలెక్టర్ ఆదేశాల మేరకు తిరిగి 150 మంది పోలీసులు కోటప్పకొండను చుట్టుముట్టారు. ఈ విషయం చిన్నపరెడ్డికి తెలియలేదు. పసిగట్టిన రత్తమ్మ వాయువేగంతో విషయాన్ని చిన్నపరెడ్డికి చేర్చింది. చిన్నపరెడ్డి అప్రమత్తుడయ్యాడు. తప్పించుకునే మార్గంగా గుట్టల్లోకి వెళ్ళిపోయాడు.

అదే సమయంలో తిరునాళ్లలో తాగుబోతుల గొడవ అనుకోకుండా మొదలయ్యింది. బ్రిటిష్ ప్రభుత్వంలో పనిచేస్తున్న సయ్యద్ హుస్సేన్, తిమ్మారెడ్డి అనే రైతు మధ్య సారాయి దుకాణంలో అల్లరి మొదలయ్యింది. సయ్యద్ హుస్సేన్ పోలీసు కాబట్టి, మిగతా పోలీసులు తిమ్మారెడ్డిపై హంతకుడుగా అభియోగం మోపి, ఎటువంటి విచారణ లేకుండా అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించసాగారు.

ఈ చర్యను వ్యతిరేకిస్తూ జనాలు పోలీసులను అనుసరించసాగారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు కూడా చేయసాగారు. ఆవేశాన్ని ఆపుకోలేక ఒక వ్యక్తి దారిలో శేషయ్య అనే పోలీసుని కర్రతో కొట్టాడు. ఆగ్రహించిన శేషయ్య తనను కొట్టిన వ్యక్తిని గ్రహించుకోలేని వాడై మరొక వ్యక్తిని తన వద్ద ఉన్న కత్తితో పొడిచి చంపాడు. ఇంకేం? పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. జనాలను చెదర గొట్టడానికి పోలిసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో చిన్నపరెడ్డి ఎద్దు ఒకటి మరణించింది. అది చూసి ప్రజలు మరింత ఆగ్రహంతో రగిలిపోయారు. "శివుడి సమక్షంలో శివుడి వాహనం నందీశ్వరుడిని చంపుతారా... ఇంక ఏ అరిష్టం దాపురిస్తున్నదో " అంటూ జనాలు పోలీసుల మీద తిరగబడ్డారు. పోలీసు శేషయ్యను ఎట్టకేలకు దొరకపుచ్చుకు న్నారు. తప్పించుకోవాలని ప్రయత్నం చేసిన శేషయ్యపై గడ్డి పరిచి నిప్పు పెట్టారు. అంతటితో ఆగని జనాలు పోలీసు ఠాణాకు కూడా నిప్పుపెట్టారు. పోలీసు సూపరింటెండెంట్ సుబ్బారావు అక్కడికి వచ్చేసరికి సగం ఠాణా తగలబడింది. అది చూసి సుబ్బారావు కూడా పారిపోయాడు. ప్రజలు అంతకంతకు రెచ్చిపోతూ.... కలెక్టర్ జవాన్లను కూడా గాయపర్చారు.

సైనికుల గుడారాలు తగులబెట్టారు. మొత్తానికి పరిస్థితి అదుపు తప్పింది. ప్రభుత్వ ఆస్తులు నాశనం అయ్యాయి. నేల రక్తసిక్తం అయ్యింది.

### చిన్నపరెడ్డిపై నేరారోపణ :

అప్పటికే గుట్టల్లోకి వెళ్లిపోయిన చిన్నపరెడ్డికి ఈ మొత్తం ఘటనతో ఏ మాత్రం సంబంధం లేదు. అయినప్ప టికీ జరిగిన మారణకాండ చిన్నపరెడ్డి జనాలను ఉద్దేశ్య పూర్వకంగా ప్రేరిపించడంతో జరిగింది అనే నిర్ధారరణకు వచ్చారు పోలీసులు. బ్రిటిష్ ప్రభుత్వానికి కూడా ఇదే నివేదించారు. ప్రభుత్వం భగ్గుమంది. చిన్నపరెడ్డిని పట్టుకుని తీరాలిసిందే అని సంబంధిత అధికారులకు హెచ్చరికతో కూడిన ఆదేశాలు జారీచేసింది.

ఇక ఆ మరుసటి రోజు 19-2-1909 నాడు బ్రిటిష్ తొత్తులైన గ్రామ పెద్దలను బ్రిటిష్ ప్రభుత్వం తరుపున అధికార యంత్రాంగం హెచ్చరించింది. చిన్నపరెడ్డిని అప్పగించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని భయపెట్టింది. ఈ క్రమం లో కలెక్టర్ ఆదేశం ఇవ్వడం , అందుకు సబ్ కలెక్టర్ కొంత సమయం తీసుకుని మప్పించి చిన్నపరెడ్డిని పట్టుకోవాలని సూచించడం కూడా జరిగింది.

మొత్తానికి తమ అధికారాలకు ఆస్తులకు భంగం కలుగుతుందని భయపడిన ఆ పెద్దలు ఆగమేఘాలమీద తమ తొత్తులైన ప్రజలను ఏకం చేసారు. పకడ్బందీగా వ్యూహారచన చేశారు. ఈ నేపథ్యంలో వేగుగా పనిచేసే రత్తమ్మ మూడో కంటికి కూడా దొరకకుండా..... చిన్నపరెడ్డి గుర్రాల కంట పడకుండా.....వెన్నంటే అనుచరులకు అభిమానించే జనాలకు అనుమానం రాకుండా.... చిన్నపరెడ్డిని పట్టుకోవాలి అనేది వ్యూహం.


ఈ ప్రకారం ప్రతికూల గ్రామస్తులు అనుకూలం నటిస్తూ చిన్నపరెడ్డి పక్షం చేరారు. ఈ క్రమంలో తమకు తాము అల్లర్లు సృష్టించుకుని చిన్నపరెడ్డి వర్గాన్ని నమ్మించారు.. కానీ వాళ్ళెవరికీ చిన్నపరెడ్డి ఆచూకీ దొరకలేదు. అట్లాంటివి జరగొచ్చు అనే జాగ్రత్తలో చిన్నపరెడ్డి ఉన్నాడు. వీరుడి ఉరి కోటప్పకొండ అల్లర్లకు సంబందించి చిన్నపరెడ్డితో పాటుగా 100 మంది అనుచరులపై గుంటూరు అదనపు సెక్షన్ న్యాయస్థానంలో క్రిమినల్ కేసు నెం 27/1909 కింద కేసు నమోదు చేయబడింది. కాగా ఈ విషయమై భారతదేశానికి అనుకూలంగా ఉన్న కొందరు విముఖం వహించారు.

ఐషర్ కార్షన్ అనే న్యాయవాది 21 మందికి ఉరిశిక్ష విధించాడు. 24 మందికి కఠిన కారాగారా శిక్షలు విధించాడు. మిగతావారికి సాధారణ శిక్షలు విధించాడు. కాగా చిన్నపరెడ్డి తాము నిరపరాధులం అంటూ మద్రాసు హైకోర్టులో అప్పీలు చేసుకున్నాడు. 17/1910 అనేది విచారణ నంబరు. . న్యాయమూర్తులుగా శ్రీమున్, శంకర్ నాయర్ లు ఉన్నారు. విచారణ జరిగింది. ముద్దాయి తరుపున స్వామినాథన్, ప్రభుత్వం తరుపున రిచ్ మాండ్, వాదోపవాదాలు జరిపారు. 1910 ఆగస్టు 18 న మద్రాసు హైకోర్టు చిన్నపరెడ్డికి ఉరిశిక్ష విధించింది.

చిన్నపరెడ్డి పారిపోయే ప్రయత్నం చేయలేదు. తప్పించుకునే ప్రయత్నం చేయలేదు. తనను దొంగ దెబ్బ తీసి పట్టుకోవాలి అనుకున్న వాళ్లకు తలఎత్తి పొగరు చూపాడు. స్వచ్ఛందంగా లొంగిపోయాడు. వేల జనాలు దిక్కులు పిక్కటిల్లేట్టుగా రోదిస్తుంటే...న్యాయం ధర్మం అనాథలై ఆ కన్నీళ్ళలో ప్రవహిస్తుంటే....

1910 లోనే వీరుడిని చిన్నపరెడ్డిని ఉరితీస్తూ ఎదురు తిరిగే మిగతా పాలెగాళ్లను ప్రభుత్వం హెచ్చరిక చేసింది.

**సై సైరా చిన్నపరెడ్డి - నీ పేరే బంగారుకడ్డీ**
**పుట్టింది రెడ్డిపాలెములో - ఏభై ముళ్ళా ప్రభను గట్టే**
**నాలుగు గాండ్ల ఎద్దులు గట్టే...** అంటూ....మరణం తర్వాత కూడా జనాలు చిన్నపరెడ్డిని మరిచిపోలేదు. పాటలుగా పాడుకుంటూ చిన్నపరెడ్డి తమ మధ్యనే జీవిస్తున్నట్టుగా పాటల్లో వెదుక్కోవడం మొదలెట్టారు.



# చీకటిలో కలిసిన సింగరేణి డిపెండెంట్ ఉద్యోగి మరణం

రూపిరెడ్డి ప్రదీప్ రెడ్డి అను నేను నా మామయ్యా సింగరేణి ఉద్యోగం కోసం ఈ జనవరిలో అప్లై చేసి కౌన్సెలింగ్ కి కూడా వెళ్ళడం జరిగింది. అప్పటికి నా మమయ్యకి మిగిలి ఉన్న సర్వీస్ కేవలం 14 నెలలు మాత్రమే. ఒక చిన్న రైతు మరియు కూలి అయిన నేను వ్యవసాయం లో నష్టం వచ్చి 3 సంవత్సరాల క్రితం 3 లక్షల అప్పు చెయ్యడం జరిగింది. అధిక వడ్డీలు చెల్లిస్తూ సంవత్సరాలు నెట్టుకొచ్చాను. గౌరవ ముఖ్యమంత్రి గారు ఉద్యోగాలు ప్రకటించగానే జీవితంపై ఎన్నో కొత్త ఆశలతో అప్లై చేసుకున్న. వ్యవసాయం లో నష్టం వచ్చిన, అధిక వడ్డీలు కడుతున్న సింగరేణి ఉద్యోగం రాగానే మెల్లగా ఒక చిట్టి కడుతూ అప్పులు తీర్చి, నాకున్న ఇద్దరు చిన్న అమ్మాయిలకు మంచి విద్య నందిస్తూ కొత్త జీవితం అందుకోవలనుకున్న నా కలల మీద నీళ్ళు పోసి నా జీవితం తో ఆడుకున్నారు.


ఇన్ని రోజులు ఉద్యోగాలు వచ్చి నాకు ఎదో ఒక దారి దొరుకుతుందని ఎదురుచూసా.. కాని ఎటువంటి లాభం లేకపాయే. ఎన్నికలు ముందుకొచ్చే. మా మామగారి సర్వీస్ చివరికొచ్చే. చివరికి పూర్తిగా ఉద్యోగం వస్తుందన్న నమ్మకం పోయింది. నాయకులందరు మాటలు చెప్పిండ్లు తప్ప ఉద్యోగాల ఇవ్వలేదు.

అప్లికేషన్స్ మరియు మీరు అడిగిన అన్ని డాక్యుమెంట్లకు ఉద్యోగం మీద ఆశతో డబ్బులు ఖర్చు చేసి చాల తిరిగాను. పోయిన ఏడాది దసరా ఎన్నో ఆశలతో ఆనందముతో జరుపుకున్న నేను ఈసారి మా కుటుంబముకి పండుగ లేకుండా చేసిన... ఇటు పూర్తిగా సింగరేణి ఉద్యోగం రాక మరియు చేస్తున్న వ్యవసాయం లో నష్టం వచ్చి ఋణ దాతల వడ్డీలు భరించలేక.. ఉద్యోగం వస్తుంది అని అందరికి చెప్పిన నేను తిరిగి ఎవ్వరికి మొహం చూపించలేక.. నాకున్న ఇద్దరు చిన్న ఆడపిల్లలకి భవిష్యతుకి భరోసా ఇవ్వలేక, మానసికంగా ఎదగని నా భార్యకి అండగా ఉండలేక ఇంత కఠిన నిర్ణయం తీసుకోవడం జరిగింది. దయచేసినా కుటుంబంని ఒకసారి పరామర్శించి మా కుటుంబంని ఆదుకోవల్సిందిగా నాయకులకి విజ్ఞప్తి చేస్తున్నాము.

ఇట్లు

రూపిరెడ్డి ప్రదీప్ రెడ్డి, గ్రామం: బత్తల పల్లి జూపాక మండలం హుజురాబాద్, కరీంనగర్ జిల్లా


జీవితంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ప్రదీప్‌కి బ్రతికున్నప్పుడు న్యాయం జరుగలేదు. కనీసం ఇతని మరణం తరువాత అయిన వీరి కుటుంబానికి న్యాయం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. ఇప్పటివరకు ఎటువంటి నాయకుడు పలుకరించలేదు. ఇతను కూడా ఒక రైతే కదా. రైతు మిత్ర ప్రభుత్వం అని చెప్పుకుంటున్న మీ హయాంలో ఇటువంటి సంఘటన జరగడం చాల విచారకరం. సింగరేణి ఉద్యోగం మీద చాల ఆశలు పెట్టుకున్నాడు. ఇటువంటి అన్యాయం ఇంకా వేరే వారికి జరుగకుండా చూడండి. వారసులకు తొందరగా న్యాయం చేయండి. ❊



ప్రదీప్‌రెడ్డి మృతదేహం

# రెడ్ల కుల దైవం ప్రజాకవి వేమరెడ్డి 606 వ జయంతి వేడుకలు.

శ్రీ శ్రీ శ్రీ మహా యోగి వేమన జయంతి 15 వ శతాబ్దము కవి. భోగియై, విరాగియై, యోగియై చివరకు జీవ సమాధి పొందిన వేమన తన పద్యములు ద్వారా తెలుగువారికేగాక, యావత్తు ప్రపంచమునకే చాటి మానవ జన్మ నెత్తినవానికి ఏది ఉండవలెను, ఆత్మ,జీవాత్మ,పరమాత్మా సంబంధములతో సహ లోకరీతులన్నింటినీ తన పద్యములలో చాటి చెప్పిన యోగి పుంగవుడు. మహాపురుషుని జయంతి పురస్కరించుకొని, రెడ్డి జాగృతి ఆద్వర్యంలో, తేది 19 జనవరి 2018 న, ఉదయం 10 గంటలకు ట్యాంక్ బండ్ పైన గల శ్రీ యోగి వేమన విగ్రహం వద్ద ఆ మహనీయుని స్ఫూర్తితో రెడ్డి జాతి సేవలో పునరంకితమవుదాం. శ్రీ యోగి వేమారెడ్డి 606వ జయంతి ఉత్సవా లను గ్రామ స్థాయిలో, పట్టణ స్థాయి లో ఉన్న రెడ్డి బంధువులు నిర్వహించి, మహనీయుల స్ఫూర్తితో, రెడ్డి జాతి ఔన్నత్యాన్ని, రెడ్డి జాతి ఐక్యతను చాటవలసిందిగా ఇచ్చిన పిలుపుకు స్పందించి, రెడ్డి బంధువులంతా జయంతి ఉత్సవాలు నిర్వహించారు.







# పేదరెడ్ల హక్కుల సాధనకై మ్రోగిన శంఖారావం: రెడ్డి మార్చ్

30 మార్చ్ 2018న, రెడ్డి జాగృతి ఆధ్వర్యం లో జరిగిన చలో ట్యాంక్ బండ్ రెడ్డి మార్చ్ కార్యక్రమానికి హాజరై శాంతియుత నిరసన తెలపడానికి తరలి వచ్చే రెడ్డి బందువులను ఎక్కడికి అక్కడ అక్రమంగా నిర్భంధించినా, ట్యాంక్‌బండ్ ప్రాంతం మొత్తాన్ని పోలీసు లతో అష్టదిగ్బంధనం చేసి, ఉద్రిక్త వాతావరణం సృష్టించినా సరే. ట్యాంక్ బండ్‌పైన హెలీకాప్టర్‌తో తిరుగుతూ, ఏదో భయంకర వాతావరణాన్ని కలిగించారు.

మీ బంధనాలన్నీ మమ్మల్ని ఆపలేకపోయాయి... కానీ ఇక్కడతో ఆపేయగలిగాము అని మీరు అనుకుంటే పొరపాటే... అతిత్వరలో సునామిలా ఉవ్వెత్తున ఎగిసిపడే సముద్రపు అలలను అవుతాం... ఇది కేవలం ఆరంభం మాత్రమే...మాకు రావల్సిన హక్కులు, సంక్షేమం సాధించుకునే దాకా మా పోరాటం ద్విగునీకృతం అవుతుందంటూ ప్రభుత్వానికి ఓ హెచ్చరిక అయింది.

రెడ్డి విద్యార్థి, యువత, రైతులు కోల్పోతున్న హక్కులను, సంక్షేమాన్ని సాధించుకొనుటకు, మనం ఎదుర్కుంటున్న ఇబ్బందులు ప్రభుత్వం దృష్టికి వచ్చే విధంగా... హైదరాబాద్ ట్యాంక్ బండ్ మీద రెడ్డి మార్చ్ మనం వేసే ప్రతీ అడుగు చరిత్రలో నిలచిపోయే విజయాన్ని అందుకోవడానికి మరింత దగ్గర చేస్తాయి..

రాబోవు తరాలకు మనం మంచి భవిష్యత్తు అందించేదే అవుతుంది. మనం ఒక్క అడుగు ముందుకేసి ప్రభుత్వాల చేత 99 అడుగులు వేయిద్దాం. ❉

రెడ్డి జాగృతి మానస పుత్రిక - రెడ్ల ఆత్మగౌరవ పత్రిక

**రెడ్డి జాగృతి మాసపత్రిక**

ప్రతి రెడ్డి బిడ్డ చందాదారులుగా చేరండి

# రెడ్డి ప్రముఖులు – లబ్ధప్రతిష్టులు

## రెడ్డి ముఖ్యమంత్రులు

నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి
వై.ఎస్ జగన్‌మోహన్ రెడ్డి
డాక్టర్ వై ఎస్ రాజశేఖర రెడ్డి
డాక్టర్ నీలం సంజీవ రెడ్డి
డాక్టర్ బెజవాడ గోపాలకృష్ణా రెడ్డి
కాసు బ్రహ్మానంద రెడ్డి
డాక్టర్ మర్రిచెన్నా రెడ్డి
తాళ్ళ రామకృష్ణా రెడ్డి (అంజయ్య)
డాక్టర్ భవనం వెంకట్రామి రెడ్డి
కోట్ల విజయ భాస్కర రెడ్డి
నేదురుమల్లి జనార్ధన రెడ్డి
ఓ.పి. రామస్వామి రెడ్డి (తమిళనాడు)
వెంకటసుబ్బా రెడ్డియార్
వి. వైతిలింగం రెడ్డియార్
క్యాసంబెల్లి చంగల్రాయ రెడ్డి
కొండా వెంకట రంగా రెడ్డి
బహద్దూర్ సుబ్బారాయ రెడ్డియార్

## రెడ్డి సివిల్ సర్వీసెస్

బి. శివకుమార్ రెడ్డి – మహరాష్ట్ర
జి. శ్రీనివాస్ రెడ్డి – గోవా
ఓ. పుల్లా రెడ్డి – ఐసీఎస్
డాక్టర్ యాగా వేణుగోపాల్ రెడ్డి
ఎమ్. మహేందర్ రెడ్డి – డిజిపి ఏపి
కె. జయభరత్ రెడ్డి ఐఏఎస్ ఏపి
ఇ.వి రామిరెడ్డి ఐఏఎస్ ఏపి
పి.రమాకాంత్ రెడ్డి ఐఏఎస్ ఏపి
సి. ఆంజనేయ రెడ్డి ఐపీఎస్, ఏపి
రెడ్డివారి వేణుగోపాల్ రెడ్డి, ఏపి
శ్రీకాంత్ రెడ్డి ఐపీఎస్
ఏనుగ శ్రీనివాసులు రెడ్డి
ఎ. రామ్మోహన్ రెడ్డి ఐఎఫ్ఎస్
పి. మహేందర్ రెడ్డి ఐపీఎస్
ఎల్. ప్రేమ్‌చంద్రా రెడ్డి ఐఏఎస్
డాక్టర్ బి.వి. ప్రసాద్ ఐఆర్ఎస్
కె. రాజేంద్రనాద్ రెడ్డి ఐపీఎస్
శివధర్ రెడ్డి –ఐపీఎస్ గుంటూరు
నాగి రెడ్డి ఐపీఎస్, కడప
మల్లా రెడ్డి ఐపీఎస్, కర్నూల్
ఎన్. వేణుగోపాల్ రెడ్డి, ఏపీ

## రెడ్డి హ్యాట్రిక్ ఎంపీలు

నీలం సంజీవ రెడ్డి
రామసబ్బం సురేందర్ రెడ్డి
డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి
అనంత వెంకట రామిరెడ్డి
కోట్ల విజయభాస్కర్ రెడ్డి
ఎం. భాగ్యా రెడ్డి
సూదిని జయపాల్ రెడ్డి
గడ్డం రంగారెడ్డి
భూమా నాగి రెడ్డి
నేదురుమల్లి జనార్ధన రెడ్డి
భీంరెడ్డి నరసింహా రెడ్డి
వాస్తుశిల్పి బి.ఎన్ రెడ్డి
ఎమ్. రాంగోపాల్ రెడ్డి
జయపాల్ రెడ్డి
(ఇండియన్ కాంగ్రెస్ )

## రెడ్డి ఎమ్మెల్యేలు

వై.ఎస్ జగన్‌మోహన్ రెడ్డి
వై. ఎస్ విజయమ్మ
తిప్పల రెడ్డి
చంద్రశేఖర్ రెడ్డి
చిర్ల జగ్గి రెడ్డి
డాక్టర్ సూర్యనారాయణన్ రెడ్డి
గౌతమ్ రెడ్డి
ఆళ్ళ రామకృష్ణా రెడ్డి
లేళ్ల అప్పి రెడ్డి
